## సాధారణ ఎన్నికలలో భాగంగా నామినేషన్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి: కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్




16లో... జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్


నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 01,నవంబర్ 2023 | 16 పేజీలు

# కాంగ్రెస్‌కు అధికారం అప్పగిస్తే రాష్ట్రాన్ని అమ్ముకుంటారు





ప్రభాతవార్త, మిర్యాలగూడ, సూర్యాపేట, హుజూర్‌నగర్, దేవరకొండ: కాంగ్రెస్‌కు అధికారమిస్తే రాష్ట్రాన్ని అమ్ముకుంటారని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. ఇప్పటికే ఆ పార్టీలో డజనుమంది తామే ముఖ్యమంత్రులమని ప్రచారం చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. మంగళవారం ఉమ్మడి నల్గొండ జిల్లాలోని హుజూర్‌నగర్, మిర్యాలగూడ, దేవరకొండలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొని ఆయన మాట్లాడారు. తెలంగాణ కోసం రైతుల సమస్యలకై ఏ ఒక్క కాంగ్రెస్ ఎమ్మెల్యేనైనా తమ పదవులకు రాజీనామా చేశారా అని కేసిఆర్ ప్రశ్నించారు.

- కాంగ్రెస్ ఏనాడు ప్రజలకోసం పనిచేయలేదు
- తెలంగాణను ఆంధ్రాలో కలిపింది కాంగ్రెస్‌నే
- ఎన్నికల్లో ప్రజలే గెలువాలి.. అంతిమ విజయం ప్రజాస్వామ్యానిదే
- అభివృద్ధి సంక్షేమ పథకాల్లో మనమే నెంబర్-1
- స్వరాష్ట్రంలో తండాలను గ్రామపంచాయతీలుగా చేసుకున్నాం
- దిండి ఎత్తిపోతల పథకం పూర్తి చేయిస్తా
- శాశ్వత సాగునీటి సమస్య పరిష్కారానికి కృషి
- బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి
- ప్రజా ఆశీర్వాద సభలలో ముఖ్యమంత్రి కేసిఆర్



2 లో..

## భువనగిరిలో 40 ఏళ్ల చరిత్ర తిరగరాయనున్నాం




### కాంగ్రెస్ బలం బలగం ఉంది.. గెలుపు మనదే : కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

16లో...

బీబీనగర్, అక్టోబర్ 31 ప్రభాతవార్త: కాంగ్రెస్‌కు బలం.. బలగం ఉన్నదని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లా పనిచేస్తే భువనగిరి ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని ఆ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ...

## రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం: ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి



16లో...

## ఈవీఎం పనితీరుపై అధికారులు అవగాహన కలిగి ఉండాలి

భువనగిరి, ప్రభాతవార్త : పోలింగ్ ప్రక్రియ, ఈ వీఎం యంత్రాల పనితీరుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు



5లో...

# కాంగ్రెస్‌కు అధికారం అప్పగిస్తే రాష్ట్రాన్ని అమ్ముకుంటారు







(మొదటి పేజీ తరువాయి..)

నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణ విషయంలో కూడా కాంగ్రెస్ పాలకులు తప్పుడు విధానాలను అవలంభించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. రాష్ట్రం మీది .. భవిష్యత్తు మీదేనని యువతకు సూచించారు. ఎన్నికల్లో యువత ప్రధాన భూమిక వహించాలి అని అన్నారు. గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసుకుని అధికారాలను కల్పించిన ఘనత బీఆర్ఎస్‌దేనని అన్నారు. రైతు బంధు పథకం పుట్టించింది తానే అని అన్నారు. ఐక్యరాజ్యసమితి కూడా ఈ పథకాన్ని మెచ్చుకుందన్నారు. కాంగ్రెస్ నాయకులు రైతు బంధు పథకాన్ని నిలిపివేయాలంటే చేస్తున్న ఫిర్యాదులను తిప్పి కొట్టాలని, ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్నపూర్ణగా మారిందన్నారు. మూడు కోట్ల టన్నుల ధాన్యం దిగుబడి సాధించే స్థాయికి ఎదిగిందని, త్వరలో పంజాబ్ రాష్ట్రాన్ని కూడా అధిగమిస్తామని అన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించే ప్రభుత్వం కావాలా ..? రైతు వ్యతిరేక ప్రభుత్వం కావాలా ప్రజలు నిర్ణయించుకోవాలన్నారు. రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. మ్యానిఫెస్టోలో పేర్కొన్న అంశాలన్నింటికి విస్తృతంగా ప్రచారం చేయాలని కేసిఆర్ సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. హుజూర్‌నగర్ ప్రాంతంలో ఏర్పాటు చేసుకున్న ఎత్తిపోతల పథకాలను గుర్తుచేశారు. అధికారంలోకి రాగానే ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేస్తామని కేసిఆర్ ప్రకటించారు. దేవరకొండలో అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఎన్నికల తరువాత దేవరకొండకు వచ్చి ఒక రోజు ఇక్కడే ఉండి సమస్యలన్నింటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఎన్నికలు రాగానే జనం ఆగం ఆగం కావదన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత 18 సార్లు సాగర్ ఎడుమ కాలువ నీరు విడుదల చేసి రైతుల సమస్యలు పరిష్కరించామన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు కంటపడి పెట్టారన్నారు. విద్యుత్, సాగునీటి సమస్యతో అల్లాడారని అన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు సహకరిస్తానని అన్నారు. దిండి ఎత్తిపోతల పథక నిర్మాణం కాంగ్రెస్ నాయకులు అడ్డుకోవడంతో నిలిచిపోయిందన్నారు. అధికారంలోకి రాగానే ఎత్తిపోతల పథకాల నిర్మాణం పూర్తిగావిస్తానని హామీ ఇచ్చారు. హుజూర్‌నగర్, మిర్యాలగూడ, దేవరకొండ ఎమ్మెల్యేలు సానంపూడి సైదిరెడ్డి, నలబోతు భాస్కరరావు, రవీంద్రకుమార్‌లను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. సభలకు పెద్ద ఎత్తున జనం రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేసి అభ్యర్థుల గెలుపుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. దేవరకొండ ప్రాంతాన్ని ఎంతగానో అభివృద్ధి చేసుకున్నామన్నారు. గతంలో మిర్యాలగూడలో సాగునీటి సమస్యకై ఉద్యమాలు జరిగిన విషయాన్ని గుర్తుచేసి ప్రస్తుతం శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి కాళేశ్వరం నీళ్ళు రప్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు కేసిఆర్ తెలిపారు. శాశ్వత సాగు నీటి సమస్య పరిష్కారమే ధ్యేయమన్నారు. ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరించగలిగామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందే ముఖ్యమంత్రుల కొట్లాట మొదలైందన్నారు. ఇప్పటికే డజను మంది ముఖ్యమంత్రులు కావాలని పోటీ పడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి ఎవరు కావాలో తేల్చుకోలేని పరిస్థితుల్లో ఉన్న కాంగ్రెస్‌కు అధికారం అప్పగిస్తే రాష్ట్రాన్నే అమ్ముకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, నాయకులు బాలమల్లు, శంకరమ్మ, అనంతరెడ్డి, బిల్యానాయక్, అంజయ్యయాదవ్, అధికార పార్టీ ఎంపీపీలు, జడ్పీటీసీలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండలో

కాంగ్రెస్ పార్టీ పేదల కోసం పనిచేయలే ఓటు బ్యాంకుకు ప్రజలను వాడుకున్నారని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. మంగళవారం దేవరకొండలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ నాయకులు అడ్డుకోవడంతోనే డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ఆలస్యమైందని, రాబోయే కొద్ది రోజులలో డిండి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పూర్తి కావడం జరుగుతుందన్నారు. పాలమూరు ఎత్తిపోతలతోపాటు దేవరకొండ నియోజకవర్గంలో 5 రిజర్వాయర్లు, ఒక బ్యారేజ్ కూడా వస్తుందని అన్నారు. తెలంగాణ రాకముందు పరిపానల ఎట్లా ఉండే, తెలంగాణ వచ్చిన తర్వాత పరిపాలన ఎట్లా ఉందో ప్రజలు ఆలోచన చేయాలని అన్నారు. కరెంటు బాధలు పోయినవి, మంచినీళ్ల బాధలు పోయినవి, సాగు మంచినీళ్ల బాధలు తీర్చుకుంటున్నామన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు బ్రహ్మాండంగా జరుగుతున్నాయని వివరించారు. గిరిజన బిడ్డల గురించి ఆనాడు ఎంత పోరాటం చేసిన ఒక్క తండాను కూడా గ్రామపంచాయతీగా చేయమంటే చేయలేదన్నారు. నేడు అన్ని తండాలను గ్రామపంచాయతీలుగా చేసుకొని మన తండాలను మనమే పరిపాలించే నినాదాన్ని నిజం చేసుకున్నామన్నారు. అలాగే గిరిజన బిడ్డలను 10 శాతం రిజర్వేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. దేవరకొండ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి చేయడం నా బాధ్యత అని హామీ ఇచ్చారు. రవీంద్ర కుమార్ ఎవరిని బాధపెట్టే ఎమ్మెల్యే కాదు, మంచి ఎమ్మెల్యే అని, మంచి ఎమ్మెల్యేను గెలిపించుకుంటే మీకు మంచే జరుగుతుందని ప్రజలకు కేసీఆర్ పిలుపునిచ్చారు. దేవరకొండలో ఇదే పెద్ద సభ అని, ఇంత మందిని చూస్తే రవీంద్ర కుమార్ 80 వేల భారీ మెజార్టీతో గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ గవర్నమెంట్ వస్తుందని, దేవరకొండలో అగ్రికల్చర్, పాలిటెక్నిక్ కళాశాల నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఆశీర్వాద సభకు భారీ ఎత్తున ప్రజలు హాజరైయ్యారు.

## మిర్యాలగూడలో

నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమించే ఉత్తమ వ్యక్తిత్వం గల బిఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావును లక్ష ఓట్లతో గెలిపించి మిర్యాలగూడ అభివృద్ధికి బాటలు వేయాలని ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్‌పి క్యాంపు మైదానంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన ప్రజాఅశీర్వాద సభలో అయన మాట్లాడుతూ 2014లో తెలంగాణ అవిర్భావం తర్వాత ప్రత్యేక ప్రణాళికలతో ప్రజా సమస్యల పరిష్కారం, ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడంతో పాటు దేశంలోని పలు రంగాల్లో తెలంగాణ నెంబర్-1గా నిలిచిందన్నారు. తలసరి అధాయం, తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ రాష్ట్టాన్ని దేశంలోనే నెంబర్‌గా నిలిపామన్నారు. రైతుల సంక్షేమం కొరకు గోదావరి జలాలను నల్లగొండ ఉదయసముదం నుండి త్రిపురారం మండలం పెద్దదేవులపల్లి రిజయర్వాయర్ నింపడంతో సాగు నీటి కష్టాలకు శాశ్వత పరిష్కారానికి లభిస్తుందన్నారు. కరెంట్ కష్టాలను అధిగమించేందుకు దక్షణ భారతదేశంలోనే అల్ట్రామెగా పవర్‌ప్లాంట్‌గా 30వేల కోట్లతో మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామరచర్లలో యాదాద్రిథర్మల్ పవర్‌ప్లాంట్‌ను ఏర్పాట్లు చేసినట్లు అయన తెలిపారు. రైతులకు 24గంటల ఉచిత విద్యుత్‌తో పాటు రైతు సంక్షేమం కొరకు రైతుబంధు, రైతు భీమా తదితర పథకాలను ప్రవేశపెట్టామని, వాటితో పాటు సబ్బండవర్గాల సంక్షేమం కొరకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, బిసి బంధు తదితర పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు చేరవయ్యామన్నారు. పన్నుల రూపంలో వచ్చిన డబ్బులను రైతుబంధులాంటి సంక్షేమ పథకాలకు ఖర్చు పెడుతుంటే ఉత్తమకుమార్‌రెడ్డి లాంటి వారు డబ్బులు దుబార చేస్తున్నారనడం సరైంది కాదన్నారు. 24గంటల ఉచిత విద్యుత్ కాకుండా వ్యవసాయానికి మూడు గంటలే సరిపోతుందన్న రేవంత్‌రెడ్డి మాటలకు ప్రజలే సమాధానం చెప్పాలన్నారు. ఇటీవల రాష్ట్రంలో పర్యటించిన కర్ణాటక ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ కర్ణాటకలో రైతులకు 5గంటలు విద్యుత్ ఇస్తూ మేమేదో గొప్పలు చేశామంటూ చెప్పుకోవడం శోచనీయమన్నారు. దళితుల అభివృద్ధి, అభ్యున్నతి కొరకు దళితబంధులాంటి పథకాలకు రూపకల్పన చేసి దశలవారీగా వారిని అభివృద్ధి పథంలో నిలుపుతామన్నారు. మిషన్ భగీరథ పథకంలో ఇంటింటికి శుద్ధమైన తాగునీరందించడంతో పాటు కర్ఫ్యూ, మతకల్లోలాలు లేని మతసామరస్యాన్ని కాపాడే శాంతియుత తెలంగాణను గత పదేళ్లలో చేసి చూపించామన్నారు. పంజాబ్‌ను తలదన్నే విధంగా 3కోట్ల టన్నుల వరి ధాన్యాన్ని పండించామని, అది దేశంలో రికార్డ్‌గా మిగిలిందన్నారు. 50ఏళ్ల కాంగ్రెస్ పాలనలో మిర్యాలగూడ ప్రాంతంలో ఎప్పుడు ఏదో సమస్య మీద ఉద్యమాలు నడిచేవని, పదేళ్లుగా భాస్కర్‌రావు ఎమ్మెల్యేగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. ప్రజా సేవే ధ్యేయంగా పనిచేసే భాస్కర్‌రావులాంటి వ్యక్తిని గెలిపించాలని, ఎన్నికల్లో వివిధ పార్టీల నాయకులు వస్తుంటారు..పోతుంటారు..ప్రజల కోసం పనిచేసే నాయకుని గెలిపిస్తే అధి ప్రజల గెలుపేనని, అంతిమగా అ గెలుపు ప్రజాస్వామ్యానికి పునాది అవుతుందన్నారు. తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొరకు ప్రకటించిన మ్యానిఫెస్టోపై విస్తృత ప్రచారం కల్పించి ప్రజలకు చేరవచేయాలన్నారు. అంతకు ముందు బిఆర్ఎస్ అభ్యర్థి స్థానిక ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత దర్శనికుడు అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన జనరంజక ఎన్నికల ప్రణాళిక ప్రగతికి శ్రీరామరక్ష అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో ప్రస్తుతం వేసిన పంటలను కాపాడుకునేందుకు సాగు నీరు విడుదల చేయడంతో పాటు ఉచిత విద్యుత్, వేల కోట్ల రుణమాఫీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, ఎంపి బడుగుల లింగయ్యయాదవ్, ఎంఎల్‌సి ఎంసి కోటిరెడ్డి, జడ్‌పి చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు, ఎన్‌బిఅర్ ఫౌండేషన్ చైర్మన్, బిఅర్ఎస్ యువనేత నల్లమోతు సిద్ధార్థ, చైతన్య తదితరులున్నారు.

## మిర్యాలగూడ రూరల్/త్రిపురారంలో

భారాస రథసారధి, గులాభి దళపతి బిఅర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు మంగళవారం మిర్యాలగూడలో జరిగిన ప్రజాఅశీర్వాద బహిరంగ సభకు హాజరయ్యారు. నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే భారాస అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు విజయాన్ని కాంక్షిస్తూ నిర్వహించిన ప్రజా అశీర్వాద సభకు మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామరచర్ల, అడవిదేవులపల్లి, వేములపల్లి, మాడ్గులపల్లి, మిర్యాలగూడ రూరల్, మిర్యాలగూడ పట్టణం నుండి వేలాది మంది ప్రజలు, గులాభిశ్రేణులు స్వచ్ఛందంగా గులాభి జెండాలను చేతబూని కోలాటలు, నృత్యాలు చేస్తూ భారీ ర్యాలీగా సభకు తరలివచ్చారు. మిర్యాలగూడ పట్టణంలోని ప్రధాన వీధుల్లో, ముఖ్యకూడళ్ల వద్ద బిఅర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోతో పాటు ప్రభుత్వ హయంలో జరిగిన అభివృద్ధి,సంక్షేమ పథకాలతో కూడిన ప్లెక్సీలు, కటౌట్లను పెద్ద సంఖ్యలో ఏర్పాట్లు చేశారు. పట్టణంలోని రాజీవ్‌చౌక్ నుండి అర్టీసి బస్టాండ్, శకుంతలథియేటర్, హనుమాన్‌పేట ప్లైఓవర్ బ్రిడ్జి వద్ద వరకు గులాభి తోరణాలు ఏర్పాటు చేయడంతో పాటు పార్టీ జెండాలు ఏర్పాటు చేశారు. దీంతో మిర్యాలగూడ పట్టణమంతా గులాభిమయంగా మారింది. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి హాజరైన ప్రజా అశీర్వాద బహిరంగ సభ బిఅర్ఎస్ నాయకులు అశించిన దానికంటే పెద్ద సంఖ్యలో గులాభిశ్రేణులు, ప్రజలు సభకు హాజరుకావడంతో సభ సక్సెస్‌తో పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజం నింపింది. వివిధ ప్రాంతాల నుండి యువత ద్విచక్రవాహనాలపై భారీ ర్యాలీ నిర్వహిస్తూ నినాదాలతో సభకు తరలివచ్చారు. ట్రాక్టర్లు, డిసిఎం వ్యాన్లు, అటోల్లో సభకు భారీ సంఖ్యలో బిఅర్ఎస్ శ్రేణులు తరలివచ్చారు. సభ విజయవంతానికి పది రోజులు ముందుగానే స్థానిక ఎమ్మెల్యే, బిఅర్ఎస్ అభ్యర్థి భాస్కర్‌రావు అధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు. పార్టీ శ్రేణుల తరలింపులో స్థానిక నాయకత్వాన్ని సమన్వయపర్చుకుంటూ సభ విజయవంతానికి కృషి చేశారు.

## అటపాటలతో సభలో అలరించిన కళాకారులు:

మిర్యాలగూడ పట్టణంలో మంగళవారం ప్రజా అశీర్వాద సభలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరిస్తూ కళాకారులు అలపించిన పాటలు సబీకుల్లో ఉత్తేజాన్ని నింపాయి. సభ విజయవంతం కావడంతో పార్టీ శ్రేణులు ఊపిరిపీల్చుకున్నాయి. సభకు అధిక సంఖ్యలో మహిళలు, యువకులు హాజరై భారాసకు సంఘీభావం తెలిపారు. గత ఐదేళ్ల కాలంలో నియోజకవర్గంలోని పలు మండలాల్లో చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రచురించిన కరపత్రాలను సభ ప్రాంగణంలో పంచారు. సభావేదిక నుండి ముఖ్యమంత్రి కెసిఅర్ మిర్యాలగూడ నియోజకవర్గ అబివృద్ధి యదాతథంగా కొనసాగాలంటే మళ్లీ భాస్కర్‌రావును అశీర్వదించి అత్యధిక మెజార్టీతో అసెంబ్లీకి పంపాలన్నారు.

## మిర్యాలగూడ పట్టణంలో పలు చోట్ల ట్రాఫిక్ అంతరాయం:

మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్‌పి క్యాంపు మైదానంలో మంగళవారం జరిగిన బిఅర్ఎస్ పార్టీ ప్రజాఅశీర్వాద సభకు నియోజకవర్గ పరిధిలోని నలుమూల నుండి వేలాది సంఖ్యలో ప్రజలు, గులాభిశ్రేణులు పట్టణానికి తరలిరావడంతో ప్రధాన సాగర్ రోడ్డు, పోస్టాఫీస్, మెయిన్‌బజార్, అంబేద్కర్ విగ్రహం, హనుమాన్‌పేట,రాఘవథియేటర్, రాజీవ్‌చౌక్ వద్ద పలుసార్లు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరిస్తూ భారీ వాహనాలను దారి మళ్లించారు. పట్టణ శివారులోనే వాహనాలను నిలిపివేయడంతో ప్రధాన రహదారులన్ని సభకు తరలివచ్చే జనాలతో కిక్కిరిసి పోయాయి.

## ఘనంగా రాష్ట్రీయ ఏకతా దివస్

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త*




540పైగా స్వతంత్ర సంస్థానాలను ఏకతాటిపై తీసుకురావడానికి మరియు తెలంగాణ ప్రాంతాన్ని భారతదేశంలో కలపడానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతగానో కృషి చేశారని మహాత్మాగాంధి విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ చొల్లేటి గోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంత్రి సందర్భంగా కేంద్ర ప్రభుత్వ నిర్దేశాల మేరకు ఏర్పాటు చేసిన రాష్ట్రీయ ఏకతా దివస్ కార్యక్రమం సందర్భంగా విశ్వవిద్యాలయం పరిధిలోని ఎన్ఎస్ఎస్ యునిట్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఏకతా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఓఎస్‌డి అల్వాల రవి, ఆడిట్ సెల్ డైరెక్టర్ కొప్పుల అంజిరెడ్డి, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల రవి, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ఎస్ అన్నపూర్ణ బట్టి, ఎన్ఎస్ఎస్ అధికారులు డా॥ప్రశాంతి, డా॥మచ్చేందర్, డా॥ఒగ్గు సైదులు, రామచంద్రుడు, మారేశ్వర్‌రావు, స్వప్న,అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో భారీ చేరికలు

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త*



ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై అన్ని వర్గాల నాయకులు ముఖ్యంగా యువత బిఆర్ఎస్‌లో చేరుతున్నారని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం నార్కట్‌పల్లి, కట్టంగూరు మండలాలకు చెందిన ఎన్ఎస్‌యుఐ నాయకులు సుమారు 100 మంది ఆయన సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు.పార్టీలో చేరిన వారందరికీ గులాబి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఎన్ఎస్‌యుఐ పట్టణ అధ్యక్షుడు తొగరవెల్లి నాగరాజ్, బంధారపు సాయి, రాచకొండ సాయికుమార్, ప్రజ్ఞాపురం అశోక్, ప్రజ్ఞాపురం ప్రవీణ్, జక్కంపూడి మహేశ్, దూడల మహేశ్, జక్కంపూడి నాని, తోటపల్లి సతీష్, వేణు, రాకేష్, మంగదుడ్ల మహేశ్, వెంకట్, అఖిల్, మనీ, జాకి, భాష,అంజి,శివ.సందీప్, ఆదిమల్ల శివ, ఉదయ్ కుమార్, కంచర్ల సూర్య, దుర్గ మనోజ్ సాయి తదితరులు ఉన్నారు.

## నేటి నుంచి కేసిఆర్ బరోసా కార్యక్రమాలు

*చౌటుప్పల్, అక్టోబర్ 31 ప్రభాతవార్త*



సిఎం కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం చేపట్టిన సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన ఇంటింటికి చేరవేసేలా నేటి నుంచి కేసిఆర్ బరోసా కార్యక్రమాలను చేపట్టాలని మండల పార్టీ అధ్యక్షులు గిర్కాటి నిరంజన్‌గౌడ్ పార్టీ శ్రేణులకు సూచించారు. మంగళవారం నిర్వహించిన బిఆర్ఎస్ గ్రామశాఖల అధ్యక్షులు, ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను వివరిస్తూ ప్రతి కార్యకర్త ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశంలో బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి, రైతు బంధు జిల్లా డైరెక్టర్ ముప్పిడి శ్రీనివాస్‌గౌడ్, మండల నాయకులు చిన్నం బాలరాజు, అల్మాసిపేట కృష్ణ, బచ్చు రామకృష్ణ, లింగస్వామి, శంకరయ్య, రమేష్, సింహాచలం, రిక్కల బాలాక్రిష్ణారెడ్డి, బుచ్చిరెడ్డి, యాదగిరి, విజయ్, శ్రీకాంత్, వెంకట్‌రెడ్డి, లింగస్వామి, ఆంజనేయులు తదితరులున్నారు.

## కేసిఆర్ బరోసా పథకాలను ఇంటింటికి చేరవేయాలి

*చౌటుప్పల్, అక్టోబర్ 31 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ శాఖ సమావేశం మంగళవారం పట్టణ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. నేటి నుంచి ఇంటింటికి తిరుగుతూ కేసిఆర్ బరోసా పథకాలను వివరించాలన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలరుల కొరగోని లింగస్వామి, ఆలె నాగరాజు, బండమీది మల్లేశం, నాయకులు గూడూరు మల్లేశంగౌడ్, వెంకటేశం, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, హరీష్, ఊడుగు రమేష్, కానుగుల వెంకటయ్య, కట్కూరి కిరణ్, తడక అమర్, అబ్దుల్లా, కానుగు బాలరాజు, నరసింహా, శేఖర్, చుక్క యాదయ్య, రాముల ముత్యాలు, రాజారత్నం, ఊదరి వెంకటేష్ మహాజన్, వల్లం దాసు సతీష్, బొంగు నగేష్, చింతల మహిపాల్‌రెడ్డి, గోశిక రవి, ఎండి.ఖలీల్, నర్సింహా, బూతు అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులున్నారు.

## దేశానికి ఇందిరమ్మ సేవలు చిరస్మరనీయం: కుందూరు జైవీర్‌రెడ్డి

*హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 31:*

దేశానికి ఇందిరాగాంధీ సేవలు చిరస్మరనీయమని కాంగ్రెస్ పార్టీ సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. మంగళ వారం స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో అనుముల మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ భారత దేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసి విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వచ్చి , నిరుపేదలకు అండగా నిలిచిందని కొనియాడారు. అదే విధంగా ఇబ్రహీంపేట గ్రామంలో నరేందర్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన ఇందిరా గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పించి, హాలియా ప్రధాన సెంటర్ అనుముల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నకిరేకంటి సైదులుమాదిగ అధ్వర్యంలో నిర్వహించిన ఇందిరా గాంధీ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని అమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి , జిల్లా కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, మాజీ ఎడమ కాల్వ వైస్ చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి,



రైతు బందు అధ్యక్షులు రావుల చినబిక్షం, అనుముల మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, శివమారయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి, అంకతి సత్యం, జెడ్‌పీటీసీ రామేశ్వరమట్టారెడ్డి, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, డాక్టర్ పాండునాయక్, నెర్మటి వెంకట్‌రెడ్డి, వెంపటి శ్రీనివాస్, పాంపాటి శ్రీనివాస్, పగడాల నాగరాజు, స్థానిక సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వారసత్వ రాజకీయాలను పూర్తిగా ఖండించాలి: బీఎస్పీ

*హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 31:*



వారసత్వ రాజకీయాలను పూర్తిగా ఖండించాలని బహుజన సమాజ్ పార్టీ సాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పోలేపల్లి రాజేష్ అన్నారు. మంగళవారం హాలియాలోని బీఎస్పీ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు ముదిగొండ వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ సాగర్ నియోజకవర్గంలో బీఅర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు వారసత్వ రాజకీయాలలో వారిని పెంచి పోషిస్తూ ఈనియోజకవర్గంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలను మభ్యపెట్టి రాజకీయంగా తమ పబ్బం గడుపుతున్నారన్నారు. ఇప్పటికైనా సాగర్ నియోజకవర్గంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రకుల పేద ప్రజలు అలోచన చేసి వారసత్వ రాజకీయాలకు ముగింపు పలకాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాక్షులు బత్తుల ప్రసాద్, రేపాక నర్సింహా, బైరాగి విజయ, జిల్లా మధు, అశోక్‌నాయక్, దుబ్బ జ్యోతి, మదుశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించడం అభివృద్ధి చేస్తా : గూడూరు

*బీబీనగర్, అక్టోబర్ 31 ప్రభాతవార్త*

బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో రెండో రోజు మంగళవారం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి ఇంటింటి ప్రచారం ముమ్మ రంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికలోల తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపితే భువనగిరిలో కని.. విని ఎరుగని రీతిలో అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవ కాశాలు కల్పించేలా భువనగిరిలో ఐటి పరిశ్రమను ఏర్పాటు చేయిస్తా నన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత నిధులతో భవనం కట్టిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సుర్కంటి జంగారెడ్డి, బోయపల్లి నర్సిరెడ్డి, గోపాల్‌రెడ్డి, ముష్కె సత్యనారాయణరెడ్డి, గూడూరు కృష్ణారెడ్డి, కొలను లక్ష్మారెడ్డి, గూడూరు బాల్‌రెడ్డి, తిరుమణి నర్సింహా, బానోతు సోములాల్, గూడూరు శంకర్‌రెడ్డి, కీరు నాయక్, గడ్డం మహిపాల్‌రెడ్డి, రవీందర్, నాగ భూషణ్, ముత్యంరెడ్డి, బాషబోయిన భాస్కర్, కిషోర్, జహాంగీర్, తుపాకి మహేష్, ప్రవీణ్, కిషోర్ తదితరులున్నారు.



## చిన్న చిన్న సంస్థానాలను ఏకీకృతం చేసిన కార్యసాధకుడు వల్లభాయ్‌పటేల్

*హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 31:*



500 పైగా చిన్న చిన్న సంస్థానాలను ఏకీకృతం చేసిన కార్య సాధకుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని హాలియా మున్సిపాలిటీలోని హాలియా పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్‌రావు అన్నారు. మంగళవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో డైరెక్టర్ తడకమళ్ల శ్రీనివాస్‌లు, ప్రిన్సిపాల్ గోపినాయర్, పీఈటీ రాంబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు బిఆర్ఎస్ పార్టీ శ్రీరామరక్ష

**–శాసనసభ్యులు, బిఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్**

*కోదాడ రూరల్ ప్రభాతవార్త:*

తెలంగాణకు బిఆర్ఎస్ శ్రీరామ రక్షా అని కోదాడ శాసనసభ్యులు, బిఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ..రాబోయే ఎన్నికల్లో యుద్ధానికి బిఆర్ఎస్ సైనికులు సన్నద్ధం కావాలి అని పిలుపునిచ్చారు. కెసిఆర్‌కు వ్యతిరేకంగా ఏకమవుతున్న శత్రువుల నాటకాలకు రాబోయే 30రోజుల పాటు నిరంతరం ప్రజాక్షేత్రంలో బిఆర్ఎస్ సైనికులు తిప్పికొట్టాలి అని పిలుపునిచ్చారు. గడప గడపకు మ్యానిఫేస్టోను చేర్చే బాధ్యత బిఆర్ఎస్ శ్రేణులదే అన్నారు. కాంగ్రెస్ హామీలు నీటిమూటలే అన్న ఎమ్మెల్యే, మ్యానిఫెస్టోను నూటికి నూరు శాతం అమలు చేసిన ఘనత దేశంలో బిఆర్ఎస్ పార్టీది మాత్రమే అన్నారు. చేసినవి ప్రజలకు చెప్పడానికి



బిఆర్ఎస్‌కు వంద ఉంటే చెప్పుకోవడానికి కాంగ్రెస్‌కు ఏమి లేదని అన్నారు. మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే గెలిచేది బిఆర్ఎస్ పార్టీనే అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం 14ఏండ్లపాటు ఉద్యమించి, కేంద్రంతో కొట్లాడి సాధించు కున్న తెలంగాణను ఈ పదేండ్లలో సాగు, తాగునీరు, మౌలిక వసతులు, సబ్బండ వర్గాల అభివృద్ధి, యువతకు ఉద్యోవకాశాలు, దేశంలోనే మిన్నగా ఐటీ అభివృద్ధి, రైతులు సర్వ ముఖాభివృద్ధి, మహిళాభ్యున్నతి, గ్రామాలు, పట్టణాల అభివృద్ధి ఇలా ఏ రంగం చూసిన అభివృద్ధిలో ముందుకుపోతున్న తీరు స్పష్టంగా కనిపిస్తున్న దన్నారు. ఇంకా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఈ అభివృద్ధికి పరుగులు ఆగకుండా తీర్చిదిద్దు కోవాలంటే ముచ్చటగా మూడో సారి బిఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చి, కేసిఆర్‌ను ముఖ్యమంత్రిని చేయడం ఒక్కటే మార్గం అన్నారు. దేశంలోనే నెంబర్‌వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ముఖ్యమంత్రి కేసిఆర్‌ను మరోసారి అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, మండల సమన్వయ కమిటీ సభ్యులు, పట్టణ పార్టీ అధ్యక్షులు, పట్టణ ముఖ్య నాయకులు, మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని ఇందిరాగాంధీకు ఘననివాళి

*అనంతగిరి, ప్రభాతవార్త :*

అనంతగిరి మండల కేంద్రంలో భారతదేశ తొలి మహిళా ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా దేశానికి ఆ మహానియురాలు అందించిన సేవలను స్మరించుకుంటూ వారికీ మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశ సమగ్రత కోసం భరతమాతకు తన రక్తతర్పణం చేసిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీ అని ఆమెను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు, ఎంపీపీ చుండూర్ వెంకటేశ్వరరావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునుకుల గోపాల్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్. బుర్ర పుల్లారెడ్డి, ఉమా శ్రీనివాస్ రెడ్డి, అమీనాబాద్ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండయ్య, బుర్ర నర్సిరెడ్డి, భూక్య రవి, సత్యనారాయణ రెడ్డి, నాగేందర్ రెడ్డి, రామకోటయ్య, జొన్నలగడ్డ కోటేశ్వరరావు, కనగాల వీరయ్య బోడపూడి సత్యనారాయణ వెంపటి వెంకటేశ్వరరావు, గద్దె రామారావు, హాటియా నాయక్, కంటూ వేణు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లోకి త్రిపురవరం సర్పంచ్

*అనంతగిరి ప్రభాతవార్త:*

మండలం పరిధిలోని త్రిపురవరం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సర్పంచ్ మండడి వీరమ్మ రంగారెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. రంగారెడ్డి ప్రారంభం నుండి కాంగ్రెస్ పార్టీలో కీలకనేతగా పనిచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు పర్యాయాలు కూడా బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడంతో రంగారెడ్డి కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరు 2019లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరపున తన భార్య వీరమ్మను బరిలో నిలిపి సర్పంచిగా ఎన్నికైన తర్వాత బిఆర్ఎస్‌లో పార్టీలో చేరారు. అనంతరం జరిగిన జెడ్పిటిసి ఎన్నికలలో మండల జడ్పిటిసి స్థానంలో తన కూతురు ఉమాను నిలిపి విజయ డంకా మోగించారు. గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ



తిరిగి కాంగ్రెస్ పార్టీలో ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో చేరారు. వీరితోపాటు వార్డు మెంబర్లు తిరుపతయ్య, హుస్సేన్, రామయ్య, గురువయ్య, కార్యకర్తలు చేరారు.

## టిడిపి శ్రేణుల సంబరాలు

*నడిగూడెం, అక్టోబర్ 31 ప్రభాతవార్త:*



ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జైళ్ల నుండి విడుదలైన సందర్భంగా మంగళవారం నడిగూడెం తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. ఆనందోత్సవాలతో బాణాసంచాలు కాల్చారు. వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం చంద్రబాబునాయుడును అక్రమ కేసుల్లో ఇరికించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొంతగాని శ్రీను, ఉపాధ్యాక్షుడు థామస్, నాయకులు వీరన్న, గుండు నాగేశ్వర్‌రావు, ఫయాజ్, ఎల్లయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్స్ భవన్‌లో సామూహిక జన్మదిన వేడుకలు

*కోదాడ రూరల్ ప్రభాతవార్త:*



సమస్యలను మరిచిపోయి సంతోషంగా గడిపేందుకు సామూహిక పుట్టినరోజు వేడుకలు ఎంతగానో ఉపయోగ పడతాయని పెన్షనర్స్ యూనియన్ కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పట్టణంలోని పెన్షనర్స్ భవన్‌లో మంగళవారంలో అక్టోబర్ నెలలో జరుపుకునే విశ్రాంతి ఉద్యోగుల పుట్టినరోజు వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు. అనంతరం మంగళవారం పుట్టినరోజు జరుపుకుంటున్న వారిని శాలువా, మెమొంటోతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వై లక్ష్మి సరసయ్య, జిల్లా కార్యదర్శి బొల్లు రాంబాబు, చిగురుపాటి వరప్రసాద్ రావు, వెంకటేశ్వరరావు, భ్రమరాంబ, పందిరి రఘువరప్రసాద్, అమృత రెడ్డి, పొట్ట జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.




## చంద్రబాబుకు బెయిల్ మంజూరు పట్ల హర్షం

*చిలుకూరు, అక్టోబర్ 31 ప్రభాతవార్త ;*



తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు ఏపీ హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడం పట్ల టిడిపి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్‌లో టపాసులు పేల్చి స్వీట్స్ పంపిణీ చెశారు. ఈ సదర్భంగా టిడిపి నాయకులు కొండా సొమయ్య మాట్లాడుతూ చరద్రబాబు నాయుడిని 52 రోజుల పాటు రాజమండ్రి జైలులో ఉంచడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సాతులూరి గురవయ్య, కొల్లు సత్యనారాయణ, కొల్లు భాస్కర్, పట్టా నాగరాజు, సుల్తానిఅచ్చయ్య,కొల్లు నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ పక్షాణ చంద్రబాబు విడుదల పట్ల నాయకులు యడవెల్లి పుల్లారావు హర్షం వ్యక్తం చెశారు.

## సాగర్ నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలి

*నడిగూడెం, అక్టోబర్ 31 ప్రభాతవార్త:*

వానకాలం వరి కోతకు వస్తున్న నేపథ్యంలో వారం పదిరోజుల పాటు సాగర్ నీటిని విడుదల చేసి వరి పైర్లను కాపాడాలని రైతులు కోరుతున్నారు. ఈనెలలో పది రోజుల పాటు సాగర్ నీటిని విడుదల చేసి తిరిగి నిలుపుదల చేయడంతో పైర్లు ఎండిపోయే పరిస్థితికి వచ్చింది. మంగళవారం హుజూర్‌నగర్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ఎమ్మెల్యే సైదిరెడ్డి సాగర్ నీటిని విడుదల చేయాలని ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కోరారు. పరిస్థితిని సమీక్షించి నీటి విడుదలకు చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారు. వారం రోజుల పాటు నీరు విడుదల చేయకపోతే వరి పైర్లు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోనున్నారు. పెట్టిన పెట్టుబడి పూడక అప్పుల పాలు కానున్నారు. ఆశించిన పంట దిగుబడి రాక నష్టపోయే ప్రమాదం ఉంది. వారం రోజుల పాటు సాగర్ నీటిని విడదల చేస్తే రైతులకు పంట చేతికి వచ్చే అవకాశం ఉంది.

## కాంగ్రెస్ గ్యారెంటీలపై ప్రచారం

*నడిగూడెం, అక్టోబర్ 31 ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలపై మండలంలోని వివిధ గ్రామాలల్లో పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుతుకూరి వెంకట్‌రెడ్డి అన్నారు. మండలంలోని రామాపురం, నడిగూడెం, రత్నావరం, తెల్లబెల్లి, సిరిపురం తదితర గ్రామాలల్లో ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందన్నారు. గ్యారెంటీ కార్డులకు ప్రజాదరణ లభించినందున అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బిజెపికే కోదాడ టిక్కెట్ ఇవ్వాలి

*నడిగూడెం, అక్టోబర్ 31 ప్రభాతవార్త:*

కోదాడ అసెంబ్లీ టిక్కెట్ బిజెపికే కెటాయించాలని మండల బిజెపి అధ్యక్షుడు దున్న సతీష్ కోరారు. పొత్తుల్లో భాగంగా జనసేనకు ఇవ్వాలని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో బిజెపికే ఇవా ్వలని ఆయన పార్టీ అదిష్టానాన్ని కోరారు. ఎంతో కాలంగా నాయకులు నియోజకవర్గంలో బిజెపి బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నేపథ్యంలో టిక్కెట్ పొందేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. బిజెపి ఆశావాహులను నిరాశపర్చకుండా బిజెపికే టిక్కెట్ ఇవ్వాలన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా అభివృద్ధి

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీలోని 4వ వార్డులో ఇంద్రనగర్, హస్తినాపురం కాలనీలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమం చేపట్టడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలను ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. భువనగిరి గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడానికి ప్రజలందరూ సిద్దంగా ఉండాలని, బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్నా అన్యాయాలకు అడ్డుకట్ట వేయాలని, ప్రభుత్వ మార్పుతో ప్రజల బతుకులు మారుతాయని నాలుగో వార్డు ఇంచార్జ్ చెరుకు నరేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కుక్క కుమార్, సీనియర్ నాయకులు ముప్పడి శ్రీనివాస్, నల్ల నగేష్, మాజీ ఎంపీటీసీ కుక్క



పార్వతమ్మ, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు గ్యార సందీప్, ఎన్ఎస్‌యుఐ పట్టణ అధ్యక్షులు కుక్క అరుణ్ కుమార్, కుక్క బాలరాజ్, యువజన నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

భూదన్ పోచంపల్లి మండల పరిధిలోని జలాల్పూర్ గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భువనగిరి నియోజకవర్గం అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని, గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలందరూ గమనించాలని, ముఖ్యంగా గడపగడపకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అని, మరొకసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి,, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, సర్పంచులు పర్నే రజిత మల్లారెడ్డి, సిర్పంగి స్వాతి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి చిలువేరు బాల నరసింహ, గ్రామ శాఖ అధ్యక్షులు రాసునూరి



లింగస్వామి, రేవెల్లి శ్రీను, నాయకులు, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీకి నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఇందిరా గాంధీ చిత్రపటానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తాలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గరీబబి హటావో, బ్యాంకుల జాతీయం, వంటి ఎన్నో సంక్షేమ పథకాలతో బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు జన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ దిగోజు నర్సింహా చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు, నాయకులు తండ శ్రీశైలం, బాశబోయిన పాపయ్య, కట్టెకోల హన్మంతు, పోతగాని మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# జై శ్రీరామ్ ఫౌండేషన్ సాయం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట గ్రామంలో ఇటీవల మరణించిన రాగిరి రుద్రమ్మ కుటుంబానికి మంగళవారం జై శ్రీరామ్ ఫౌండేషన్ తరుపున రూ.5వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గండ్ల నర్సింగరావు, ఎర్రగోకుల వినోద్, చింతం వేణు, కొన్నే విజయ్, సంగం వేణుగోపాల్, సంగం ఆంజనేయులు, కోయ మధు, ఊట్కూరి లక్ష్మణ్, రాగిరి బాలయ్య, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# రాజాపేటలో ఇందిరమ్మ వర్ధంతి

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆఫీసు వద్ద ఇందిరా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆలేరు మార్కెట్ మాజీ చైర్మన్ కాలే సుమలత మాట్లాడుతూ.. ప్రపంచానికే భారతదేశం గొప్పతనాన్ని చాటి చెప్పిన మహావనిత ఉక్కుమనిషి ఉక్కు సంకల్పం గల ధీరశాలి అని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేడిశెట్టి సురేష్, కాకాల భరత్, ఎక్కల దేవి వెంకటేష్, ఉప్పలయ్య, నరసింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్షతగాత్రురాలిని పరామర్శించిన గొంగిడి సునీత

రాజాపేట ప్రభాతవార్త:

ప్రజా ఆశీర్వాద సభలో సట్ట బాల నర్సమ్మకు యాక్సిండెంట్ అయి కాలు ప్యాక్చర్ కాగా విషయం తెలిసిన వెంటనే ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఈసీఐఎల్ తులసి హాస్పిటల్‌కి వెళ్లి పరామర్శించి అన్ని విధాల ఆదుకుంటామని హాస్పిటల్‌లో అయ్యే ఖర్చులన్నీ బరిస్తానని, వారి కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకోవాలని ఆశించారు.

# ప్రజాఏక్తా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రేణుకుంట్ల ముఖేష్

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని భీమనపల్లి గ్రామానికి చెందిన రేణుకుంట్ల ముఖేష్ భువనగిరి నియోజకర్వగ ప్రజాఏక్తా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నియమితులయ్యారు. మంగళవారం హైదరాబాదులోని ప్రజా ఏక్తా పార్టీ కార్యాలయంలో ప్రజా ఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ చేతుల మీదుగా బీ ఫామ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ప్రజా సేవయే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. ప్రజా ఏక్తా పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం అభ్యర్థి సానెం రాజు గౌడ్, మండల అధ్యక్షుడు ధ్యానమైన శీను తదితరులు పాల్గొన్నారు.

# బంటుగూడెంలో కాంగ్రెస్ ప్రచారం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రం బంటుగూడెంలో కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపు కొరకు ఆరు సంక్షేమ పథకాలు ప్రచారం మంగళవారం చేశారు. మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్, టౌన్ నాయకులు ఐరన్ కుమార్, మేడిశెట్టి సురేష్, బిఎల్ఎలు అంకతి రమేష్, గోలన స్వామి, కాకల భరత్, శ్రీరాముల, ప్రశాంత్, బిక్షపతి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# కొప్పుల హరిదీప్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



మండల కేంద్రంలో ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, కూరెళ్ల సర్పంచ్ ఉప్పలయ్య, కోరే బిక్షపతి, కోరే వెంకన్న, తవిటి వెంకటేశ్వర్లు, పాశం ప్రభాకర్, తవిటి లక్ష్మి, బీఆర్ఎస్ నాయకుడు కొప్పుల హరిదీప్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరిన ఆత్మకూరు మండల యువకులు మల్గ క్రాంతి, పంజాల రాజు, నాతి వినయ్, కొమ్మరాజుల నాగరాజు, కొమ్మరాజుల ఉదయ్, నాతి సన్నీ, లోడ్ ప్రదీప్, పంజాల సాయి, బానోత్ బాలరాజు, నాగం సంజయ్, మెరుగు తరుణ్, లింగస్వామి, కోరే శశి, మజ్జిగ ఎలేందర్, పబ్బతి అనిల్, బుసిగంపల లోకేష్, శిగ సాయిరాం, పొనగాని నితిన్, శీగ శ్రీకాంత్ తదితరులు చేరారు.

# పోగొట్టుకున్న ఫోన్‌ను అప్పగించిన ఆత్మకూర్(ఎం) పోలీసులు

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:




మే నెలలో పారుపల్లి గ్రామస్థుడు అయిన బయ్యాని సత్యనారాయణ, తన యొక్క రియల్‌మీ ఫోన్‌ను, పోగొట్టుకొని, స్టేషన్ నందు దరఖాస్తు ఇవ్వగా, సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా, అట్టి సెల్‌ఫోన్‌ను కనిపెట్టి, సదరు బయ్యాని సత్యనారాయణకు అప్పగించారు. పోయిన ఫోన్ దొరికినందుకు సదరు వ్యక్తి ఆనందం వ్యక్తం చేస్తూ పోలీసు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆరుగ్యారంటీలు నూరు శాతం ..ప్రజా ఆశీర్వాద కార్యక్రమంలో వేముల

## భారీగా కాంగ్రెస్‌లో చేరికలు

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త*

ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచిన అనంతరం రాష్ట్రంలో ఎన్నికల మెనిఫెస్టోలో ప్రకటించిన విధంగా కాంగ్రెస్ పార్టీ ఆరుగ్యారంటీలను నూరు శాతం అమలు చేస్తుందని నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం అన్నారు. మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆధ్వర్యంలో మండలంలోని మాండ్ర, తిరుమలగిరి గ్రామాలలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాదం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మాండ్ర గ్రామానికి ఎప్పుడు వచ్చినా సొంత గ్రామానికి వచ్చిన అనుభూతి కలుగుతుందని, 2014,2018 ఎన్నికలలో కూడా ఇక్కడినుండే ఎక్కువ మెజార్టీ వచ్చిందని అందుకు ఆయన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఎవరి మీదనో విమర్శలు చేసే అవసరం తనకు లేదని, తాను చేసే సేవలను ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే 30 రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో యువకులు, రైతులు, ఉద్యోగులు ఎవరికీ కూడా స్వేచ్ఛ లేదని, ఒక్క అర్హత పరీక్ష కూడా సరిగా నిర్వహించలేదని , మీరు వేసే ఓటు మన తలరాతలనే మార్చుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్‌తోనే రాష్ట్రంలో ఆంధీయ పాలన ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఇరు గ్రామాలకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్, వివిధ పార్టీల నాయకులు 150 మంది ఆయన సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన మాజి ఉపసర్పంచ్ తరాల శ్రీశైలం, వార్డు సభ్యులు గురిజ రాములు, మల్లెబోయిన రామలింగయ్య -అనిత, కన్నెబోయిన ఐలయ్య-ఐలమ్మ, చేతరాజు సత్తయ్య, పాండు , మహేశ్, వెంకన్న, గణేష్, మల్లేష్ రాజు, జశ్వంత్ రెడ్డి, రాములు, శివ, శ్రీశైలం, నవీన్, చంద్రశేఖర్, శివకుమార్ , బెల్లి యశోద, బోడ నర్సింహ్మ, మహేశ్వరి, పర్వతాలు, చిరంజీవి, మారయ్య, వెంకన్న, పెద్దులు, మల్లయ్య, కేశవులు, సత్తయ్య, వెంకట్ రెడ్డి, రాంరెడ్డి, నరేందర్ రెడ్డి, అచ్చి రెడ్డి, శంక రయ్య, లింగయ్య, పరమేశ్, లింగస్వామి, మచ్చగిరి, సత్తయ్య, శ్రీశైలం, కిరణ్, మహేశ్, చంద్రయ్య, నాగేశ్ తదితరులకు ఆయన పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్‌లు దొండ సౌమ్య-రమేశ్, గ్రామ శాఖ అధ్యక్షులు దొండ రమేశ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం

-దేశ రాజకీయాల్లో కీలక మలుపు

-జడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి

*చింతపల్లి ప్రభాతవార్త:*

బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు దేవరకొండ నియోజకవర్గంలో మంగళవారం జరిపిన భారీ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభ విజయవంతమైందని చింతపల్లి మండల జడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు. ఎనిమిదిన్నరేళ్ళ అత్యల్పకాలంలోనే తెలంగాణను అత్యద్భుతంగా అభివృద్ధి చేసి, ఈ దేశానికే మోడల్‌గా నిలిపిన సీఎం కేసీఆర్ లాంటి నాయకుడు దేశానికి సారథ్యం వహిస్తే ఈ దేశ ప్రజలకు ఇంకా ఎంతో మేలు జరుగుతుందనే సంకేతాన్నిచ్చిందన్నారు. అబ్‌కి బార్ కిసాన్ సర్కార్ అనే నినాదంతో రైతు రాజ్యం తేవాలనే సిఎం కేసీఆర్ లక్ష్యానికి భారీ ఆమోదం లభించిందని హర్షం వ్యక్తం చేశారు. సహజ వనరులు, మానవ సంపద పుష్కలంగా ఉన్న భారతదేశం ప్రపంచంలోనే అత్యున్నత సుసంపన్న దేశంగా మారుతుందనే భరోసా ప్రజలకే ఏర్పడిందన్నారు. కేంద్రంలో ఉన్మాద పోకడలతో పరిపాలన చేస్తున్న బీజేపీ పాలనకు ప్రజలు చరమగీతం పాడాలంటే, దేశ అభ్యున్నతే ధ్యేయంగా అడుగుల వేస్తున్న బీఆర్ఎస్ వంటి పార్టీలకు పట్టం కట్టాల్సిన అవసరం



ఉన్నదని దేవరకొండ నియోజకవర్గంలో విజయవంతమైన బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ ఈ దేశ రాజకీయాల్లో కీలక మలుపుగా నిలవనున్నదని తెల్పి చెప్పారు. దేవరకొండ నియోజకవర్గ ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించి నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు

*గుర్రంపోడ్, అక్టోబర్ 31, ప్రభాతవార్త:*

గుర్రంపోడ్ మండలంలోని పాల్వాయి, కొప్పోలు గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ స్వర్గీయ ఇందిరాగాంధీ దేశానికి మొట్టమొదటి మహిళా ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టిందని తన పదవీకాలంలో దేశానికి చేసినటువంటి సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తగుళ్ళ సర్వయ్య యాదవ్, జెడ్పిటిసి గాలిసరిత రవికుమార్, మాజీమండల పార్టీ అధ్యక్షులు కంచర్ల వెంకటేశ్వర్‌రెడ్డి, జలా చిన్న సత్తయ్య యాదవ్, యువజన నాయకులు సూదిని జగదీశ్వర్‌రెడ్డి, కుప్ప అమరేందర్‌గౌడ్, మండలి లింగయ్య యాదవ్, కాటపల్లి రాధాకృష్ణ, మాజీవైస్ ఎంపిపి వద్దగోని యాదగిరిగౌడ్, నరసింహారావు, ఓబిసి అధ్యక్షులు కొత్త నాగరాజ్, గట్టుపల్లి నిర్మల మణిపాల్‌రెడ్డి, బైరెడ్డివిజయ్‌కుమార్, వెంకటాపురం అచ్చాలు, మునుకుంట్ల ప్రతాపరెడ్డి, మాచిన చిన్న వెంకట్‌రెడ్డి, బైరెడ్డి సత్యనారాయణ, పసునూరి కృష్ణయ్య, బొడ్డుపల్లి నరసింహ, కట్టబోయిన యాదయ్య, లింగయ్య, గిరి, విష్ణు, రమేష్, దుర్గయ్య, కొండల్, సత్యనారాయణ, నరేష్, చిన్న మారయ్య, దుర్గయ్య, మాల వెంకట్‌రెడ్డి, వెంకటయ్య, అశోక్, ఉప సర్పంచ్ గిరి రమేష్ గౌడ్, గిరి శ్రీను గౌడ్, భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండ వార్త

# కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దగ్ధం

*నాగార్జునసాగర్, అక్టోబర్ 31, ప్రభాతవార్త:*



నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ ఐదవ వార్డులో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను ఐదవవార్డు కౌన్సిలర్ హీరే కార్ రామేజీ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రమేష్‌జి మాట్లాడుతూ రాజకీయాల్లో గుండాలుగా వ్యవహరించడం సమంజసం కాదని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యంలో అందరూ ప్రశాంత వాతావరణంలో ఉండేందుకు సహకరించాలన్నారు. ఈకార్యక్రమంలో నిమ్మల ఇందిరా కొండయ్య గౌడ్, చాంద్‌పాషా, చంద్రమౌళి, లక్ష్మణ్ నాయక్, ఆదాస్ విక్రం తదితరులుపాల్గొన్నారు.

# గురుకులంలో జాతీ సమైక్యత ప్రతిజ్ఞ

*నాగార్జునసాగర్, అక్టోబర్ 31, ప్రభాతవార్త:*



నాగార్జునసాగర్ బిసి గురుకులంలో జాతీయ సమైక్యత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకొని ఈ సమైక్యత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రజనీకాంత్ సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులు, అధ్యాపకులు విద్యార్థులు సమైక్యత ప్రతిజ్ఞను చేశారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ కృష్ణ, చంద్రమౌళి, ఏటిపిరమేష్, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు బేయిల్ ముంజూరు కావడం పట్ల హర్షం

*చౌటుప్పల్, అక్టోబర్ 31 ప్రభాతవార్త*



ఓటిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడికి మధ్యంత బేయిల్ మంజూరు కావడం పట్ల టిడిపి మండల అధ్యక్షులు ఎండి.హన్నుబాయి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కార్యాలయం ముందు హర్షం వ్యక్తం చేస్తూ బాణా సంచాలు కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు బదుగు లక్ష్మయ్య, సిలివేరు నర్సింహ, నల్ల పర్వతాలు, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, సయ్యద్ వహీద్, పోలోజు గోవిందాచారి, వర్కాల వెంకటేశం, టి.బాబు, జంగయ్య, గాలయ్య, రవి, రాందాసు, భిక్షపతి, వెంకటేశం, శ్రీను, గార్లపాటి నర్సింహారెడ్డి, రంగయ్య, అశోక్, నర్సింహ, శంకర్, అశోక్ తదితరులున్నారు.

# నకిరేకల్‌లో ఎగిరేది కాంగ్రెస్ జెండాయే

**చిట్యాల, అక్టోబర్ 31, ప్రభాతవార్త:**

రాబోయే అసెంబ్లీలో ఎన్నికల్లో నకిరేకల్ ఎగిరేది కాంగ్రెస్ జెండాయని శాసన సభ మండలి మాజీ వైస్ చైర్మన్ నేతి విద్యాసాగర్ అన్నారు. మంగళ వారం పార్టీ నాయకుడు దుబ్బాక నియోజకవర్గం 40 సంవత్సరాలుగా నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగిరింది అంటే అది నావల్లనేనని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశంన్ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. దుబ్బాక నరసింహారెడ్డి మాట్లాడుతూ వేముల వీరేశం,నేతి విద్యాసాగర్ రాకతో కాంగ్రెస్ పార్టీతో మరింత బలం చేకూరింది అని అన్నారు. అంతకు ముందు స్థానిక కనకదుర్గ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, పార్టీ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మినరసింహ, పట్టణ అధ్యక్షులు జడల చిన్నమల్ల యాదవ్, కాటం వెంకన్న, ఎద్దుల పురి కృష్ణ, పాశబోయిన నరసింహ, బట్టు అయిలేష్, జిట్టా చిన్నస్వామి, జంపాల వెంకన్న, గంగపురం గణేష్, మెట్టు మనోహర్, దేశపాక రాజేష్ తదితరులు ఉన్నారు.






## ఇందిరా గాంధీకి ఘన నివాళులు

**చిట్యాల, అక్టోబర్ 31, ప్రభాతవార్త:**



మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్థంతినీ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. శాసన మండలి మాజి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దుబ్బాక నరసింహ రెడ్డిలు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరాగాంధీ ఈ దేశానికి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, పార్టీ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మినరసింహ, పట్టణ అధ్య క్షులు జిట్టా చిన్నస్వామి, జంపాల వెంకన్న, గంగపురం గణేష్, మెట్టు మనో హర్, దేశపాక రాజేష్ ఎడ్ల మహాలింగం యాదవ్ తదితరులు ఉన్నారు.

ఫోటో రైటప్: కేతేపల్లి 1

## కాంగ్రెస్‌తోనే ఇందిరమ్మ పాలన సాధ్యం

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త**



వచ్చే అసెంబ్లీ ఎన్నికలు రానున్న సార్వత్రిక ఎన్నికలకు నాంది కానున్నాయని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్‌తోనే ఇందిరమ్మ రాజ్యం మళ్ళీ వస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.మంగళవారం మాజి ప్రధాని ఇందిరాగాంధి వర్ధంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలో ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అరి ్పంచి దేశ ప్రగతికి, పటిష్టతకు ఆమె చేసిన సేవలను కొనియాడారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, అలుగుబెల్లి రవీందర్ రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి, మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య, నాయకులు ఐతరాజు యాదయ్య, సట్టు సత్తయ్య, రాధారపు భిక్షపతి, దోసపాటి కోటేశ్, పుల్లెంల అచ్చాలు, భరత్, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, లింగాల రాములు, నర్సింహ్మా, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సైకిల్ యాత్రను ప్రారంభించిన మనోజ్

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ అన్ని స్థానాల్లో ఘన విజయం సాధించి ముఖ్యమంత్రి కేసీఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయాలనే ఆకాంక్షతో హైద్రాబాదు నుండి తిరుపతికి వెళ్ళే సైకిల్ యాత్రను చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ మంగళవారం ప్రారంభించారు.రాష్ట్రంలో, నియోజకవర్గంలో గులాబి జెండా ఎగరడం ఖాయమని అన్నారు.



## తండ్రి గెలుపుకు తనయుని ప్రచారం

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త**



నకిరేకల్ శాసన సభ్యులుగా చిరుమర్తి లింగయ్య గెలుపు కొరకు ఆయన తనయుడు చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ మంగళవారం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో ప్రచారం నిర్వహించారు.నియోజకవర్గ అభివృద్ధి గతంలో ఎన్నడూ లేని విధంగా చేసి చూపించిన లింగయ్యను గెలిపించుకుని మన ప్రాంతాన్ని మరింత అభివృద్ధి పరుచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ముఖ్య కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచే విధంగా సంక్షేమ పథకాలతో దూసుకువెళుతుందని అన్నారు.ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన యువ నాయకులు ఆయన సమక్షంలో పార్టీలో చేరగా వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.చిరుమర్తి లింగయ్య అత్యధిక మెజార్టీతో గెలిచేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## హెచ్‌వికు ఘన నివాళి

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త**




నిరంతర విద్యావ్యాప్తితో పాటు విద్యార్థుల శ్రేయస్సుకై నిరంతరం తపించిన ప్రొ. హెచ్.వెంకటేశ్వర్లు (హెచ్‌వి) సేవలు స్ఫూర్తిదాయకమని ఆయన చదువు చెప్పిన విద్యార్థుల మనస్సులో చిరస్మరణీయమని ఎంజియు వైస్ ఛాన్స్‌లర్ ప్రొ॥సిహెచ్.గోపాల్‌రెడ్డి, ఓయు విశ్రాంత ఉపాధ్యాయులు ప్రొ॥పురుషోత్తం రావు, ఎంజియు అసిస్టెంట్ అసోసియేట్ ప్రొ॥లు కొనియాడారు.మంగళవారం ఎంజియులో వివిధ హోదాలలో సేవలందించిన ప్రొ॥హెచ్.వెంకటేశ్వర్లు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో పాల్గొని ఆయనకు నివాళులు అర్పించి మాట్లాడారు. ఆయన సేవలను, విద్యార్థుల భవితకు చేపట్టిన కార్యక్రమాలను వివరించి వారి సేవలను కొనియాడారు.కార్యక్రమంలో వివిధ విభాగాల డిపార్ట్‌మెంటు హెడ్‌లు, అధ్యాపకులు, అధా ్యపకేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొని నివాళులు అర్పించారు.

## ఇందిరా వర్ధంతి వేడుకలు

**చౌటుప్పల్, అక్టోబర్ 31 ప్రభాతవార్త**

చౌటుప్పల్‌లోని రాజీవ్ స్మారక భవన్‌లో స్వర్గీయ ప్రధాని ఇందిరాగాంధీ 39వ వర్ధంతి వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్, ఊదరి నర్సింహా, ఎండి.ఖయ్యూం, బోయ రామచంద్రం, కేతరాజు అచ్చయ్య, బీమయ్య, దయాకర్, రాజీవ్, నర్సింహా, రాజయ్య, నాగరాజు, యూసుఫ్, గోపాల్, సతీష్, ఊదరి శ్రీనివాస్, రమేష్, లింగస్వామి, శ్యామ్, ఎడ్ల లింగస్వామి, గోపాల్, రాజశేఖర్ తదితరులున్నారు.



## వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**కేతేపల్లి, అక్టోబర్ 31, ప్రభాతవార్త**



కేతేపల్లి మండలం కొండకింది గూడెం,నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులను ఏర్పాటు చేయాలి

**-జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రియాంక**

**కోదాడ రూరల్ ప్రభాతవార్త:**

నవంబర్‌లో జరిగే సార్వత్రిక ఎన్నికల పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సూర్యాపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రియాంక అన్నారు. మంగళవారం స్థానిక ఆర్డిఓ కార్యా లయంలో పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులపై ఏర్పాటు చేసిన సమీక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రియాంక పాల్గొని మాట్లాడుతూ..ఈ సార్వత్రిక ఎన్నికలలో అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు ముందు ానే తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ విషయంలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా సక్రమంగా నిర్వర్తించా లని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్వో సూర్యనారాయణ, మండల స్పషల్ ఆఫీసర్లు తాసిల్దార్‌లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్, సెక్టోల్ ఆఫీసర్స్, పంచాయితీ సెక్రెటరీలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## పోరాటాలకు పెట్టిన పేరు సిపిఐ

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పోరాటాలకు, సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా వారి వెంట ఉండి ఎవ్వరికీ భయపడకుండా పోరాటాలు నిర్వహించే ఏకైక పార్టీ సిపిఐ అని ఆ పార్టీ నాయకులు అన్నారు.మంగళవారం హైద్రాబాదులో జరిగిన సమావేశంలో రానున్న ఎన్నికల్లో నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పార్టీ మండల కార్యదర్శి పెండ్యాల శంకర్‌ను ప్రకటించిన నేపథ్యంలో ఈ మేరకు మండల నాయకులు ఎన్నికల్లో ప్రజలు తమకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# రైతుల కష్టాలు...బాధలు తెలిసినోన్ని...

# ఆలోచించండి ఓటెయ్యండి - ముఖ్యమంత్రి కెసిఆర్

### శపథాలు కాదు....ప్రజలకు పనులు చేయాలి

### ఆయకట్టుకు సాగర్ నీళ్ల పదిరోజులు వదులుతాం

### మంచి భవిష్యత్తుకోసం యువత బిఆర్ఎస్‌ను గెలిపించాలి

### సభ సక్సెస్ శ్రేణుల్లో ఉత్సాహం నింపిన ప్రజా ఆశిర్వాద సభ

**గరిడేపల్లి, హుజుర్‌నగర్ టౌన్, ప్రభాతవార్త**

నాగలి పట్టినోన్ని...కరెంటుకోసం పొలం కాడ పండినోన్ని..నేను కూడా కాపునే 26బోర్లు వేసిన....రైతల కష్టాలు,,,నష్టాలు,,,బాధలు తెలిసినోన్ని..ఆలోచించండి ఓటెయ్యండి..అని ముఖ్యమంత్రి కెసిఆర్ పేర్కొన్నారు. మంగళవారం హుజుర్‌నగర్‌లో జరిగిన బహిరంగసభలో కెసిఆర్ ఈవాఖ్యలు చేశారు..పోటి చేసే అభ్యర్ధిని కాదు ఆయన వెనుక ఏపార్టీ ఉంది.. ఎలాంటి లక్ష్యాలతో పనిచేస్తుంది..పార్టీ వైఖరేంది.. దృక్పదం ఏమిటని చూసి నలుగురు కలిసి చర్చించి ఓటెయ్యండి కోరారు.గాలి మాటలు వినకండి ఎన్నికలొచ్చినయి..గత్తరగత్తర కాకండి మంచిచెడులు విచారించి ఆలోచన చేసి ఎవరైతే మంచి జరుగుతది గుర్తించి ఓటెయ్యాలని సూచించారు.నాయకుల గెలుపుకాదు ప్రజల గెలుపు కావాలని..అప్పుడే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. యువత కూడా ఆలోచించాలి భవిష్యత్తు మీది మీరు వేసే ఓటు భవిష్యత్తును నిర్ణయిస్తుందన్నారు. సాగునీళ్ల లేక, కరెంటు లేక పంటలు పండక రేయంబవళ్లు కరెంటు మోటరు వేసేందుకు పడ్డ కష్టాలు మరిచపోతమా హుజుర్‌నగర్ నియోజకవర్గంలోని మఠంపల్లి, పాలకవీడుతో పాటు చివరి భూములకు సాగు నీళ్లందక కాల్వల తూముల వద్ద పడిగాపులు పడ్డ రోజులు ఎలా మరిచిపోతామని ఈకష్టాలు, నష్టాలు బాధలు కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నప్పుడే కదా జరిగిని విషయం నిజం కాదా అని ఎద్దేవా చేశారు. తెలంగాణ వచ్చుడో కెసిఆర్ చచ్చుడో అని పోరాడితే వచ్చిన తెలంగాణలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్న తొమ్మిదన్నర సంవత్సరాలలో 14సార్లు సాగర్ నీళ్ల విడుదల చేశామన్నారు. దేశంలో ఎక్కడలేనివిధంగా రాష్ట్రంలో వ్యవసాయానికి 24గంటలు కరెంటు ఇచ్చిన మాట వాస్తవం కాదా, ఇప్పుడేమో కాంగ్రెస్ వాళ్ల వ్యవసాయానికి 3గంటల కరెంటు సరిపోతుందంటున్నారు. ఇక్కడ పోటి చేసే ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రైతుబంధు ఇచ్చి డబ్బులు వృదా చేస్తున్నారని అంటున్నారు. ఇప్పటికే పదిమంది నాయకులు ఎవరికి వారు నేనే ముఖ్యమంత్రిని అంటు పోటిపడుతున్నారు. వీళ్లా అధికారంలోకి వస్తే ప్రజలకు న్యాయం చేసేదని దుయ్యబట్టారు. రైతుబంధు అనే పదాన్ని పుట్టించిందే కెసిఆర్ దానిని ఎవరు ఆపలేరని, రైతులకు వ్యవసాయానికి 24 కరెంటు ఇచ్చితీరుతామని తెలిపారు. తెలంగాణ రాక ముందు కిరణ్‌కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అసెంబ్లీ సాక్షిగా తెలంగాణకు ఒక్క పైసా కూడా ఇవ్వనని అంటే ఆ అసెంబ్లీలో ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు ఉండికూడా ఎదిరించిన కాంగ్రెస్ మగాడులేడని గుర్తుచేశారు. 1956లో కాంగ్రెస్‌పార్టీ చేసిన చిన్న పొరపాటుతో 58 ఏండ్ల పాటు తెలంగాణ ప్ర జలు ఏడ్వాల్సి వచ్చిందన్నారు. మళ్లి ఆరోజులు రావాలని తెలంగాణ ప్రజలు కోరుకోవటంలేదని, తెలంగాణలో ప్రతి సమస్యపై కొట్లాడింది బిఆర్ఎస్ నాయకులేనని ఆయన గుర్తుచేశారు. పల్లెలన్ని, రైతులంతా చల్లగుండాలని రైతుబంధు అమలుచేస్తే స్వామినాథ న్, యునెస్కో మెచ్చుకుంటే ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాత్రం తిడుతున్నాడన్నారు. తెలంగాణలో 3కోట్ల టన్నుల ధాన్యం పండించి దేశంలో మన రా ష్ట్రాన్ని రెండవస్థానంలో నిలపి రైతాంగం తన కల నెరవేర్చారని తెలిపారు.

**ధరణితో రైతులకు శ్రీరామరక్ష :**

ప్రభుత్వం చేతిలో ఉన్న అధికారాన్ని తొలగించి పారదర్శకంగా ధరణి తీసుకొచ్చామని ముఖ్యమంత్రి కెసిఆర్ తెలిపారు. ధరణితో రైతుల రికార్డులన్ని పధిలంగా ఉన్నాయని తెలిపారు. మీ పొలలకి సంబంధించి రైతు బొటనవేలు వేస్తే తప్ప సిఎంకి కూడా వీలుకాదన్నారు. ఈరోజు నేరుగా రైతుల ఖాతాలో డబ్బులు పడుతున్నాయంటే ధరణి గొప్పతనమే అని చెప్పారు. ఈరోజు మండల కేంద్రాలలోనే రిజిస్ట్రేషన్‌లు ఎంత సులువుగా జరుగుతున్నాయో రైతులు గమనించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ వాళ్ల ధరణిని తీసేస్తామంటున్నారు, రెతుబంధు, 24కరెంటుపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఎన్నికలు వచ్చినవి కాబట్టి మళ్లి ఓటు అడుగేందుకు వస్తున్నారు. ప్రజలే ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు.

**ఆయకట్టుకు సాగునీటిని వదులుతాం :**

సాగర్‌లో సమృద్ధిగా నీరు లేనప్పటికి హుజుర్‌నగర్, కోదాడు, సాగర్ ఎమ్మెల్యేలు ఎడుమకాల్వకు సాగునీటిని విడుదల చేయాలని కోరితే ఇటీవల పంటలకు నీటిని విడుదల చేసి కాపాడిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. మళ్లి ఇప్పుడు మరో పదిరోజులు నీటిని విడుదల చేస్తే పంటలు బయటపడుతాయని రైతులకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే సైదిరెడ్డి కోరగా ముఖ్యమంత్రి నాలుగురోజుల్లో సాగర్ నీటిని విడుదల చేస్తామని ఆయన హామి ఇచ్చారు.

**సైదిరెడ్డిని గెలిపించండి : సిఎం**

హుజుర్‌నగర్ అభ్యర్ధి శానంపూడి సైదిరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించే బాధ్యత మీదని, హుజుర్‌నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాదేనని ముఖ్యమంత్రి కెసిఆర్ హామి ఇచ్చారు. రైతుబంధు వద్దనే ఉత్తమ్ కావాలా, రైతుబంధు ఇచ్చే సైదిరెడ్డి కావా లో మీరే తేల్చుకోవాలని కోరారు. యువకుడు, ఉత్స హావంతుడైన శానంపూడి సైదిరెడ్డిని గెలిపిస్తే ఈప్రాంత ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండటమే కాకుండ అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

**సభ సక్సెస్ :**

బిఆర్ఎస్ సభతో హుజుర్‌నగర్ పట్ట ణం గులాభి మయమైపోయింది. సిఎం సభకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ముఖ్యమంత్రి బహిరంగసభకు ప్రజలు భారీగా హాజరయ్యారు. జై కెసిఆర్, జై సైదన్న నినాదాలతో హోరెత్తిన సభ ప్రాంగణం. సభ విజయవంతం కావటంతో గులాభి శ్రేణుల్లో ఉత్సాహం నింపింది. సభా ప్రాంగణంలోని అన్ని గ్యాలరీలు నిండటంతో ప్రజలు చాలామంది బయటనే నిలబడాల్సి వచ్చింది. అధికసంఖ్యలో ప్రజలు రావటంతో నాయకుల్లో కూడా సంతోషం నింపింది.





## సిఎం కెసిఆర్ సహకారంతో అభివృద్ధిలో హుజూర్‌నగర్



**హుజూర్‌నగర్‌టౌన్, గరిడేపల్లి అక్టోబర్ 31 ప్రభాతవార్త**

తెలంగాణ ఆదర్శ ముఖ్యమ ంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సహకారంతో నియోజకవర్గంలో రూ.4 వేలకోట్లకు పైగా అభివృద్ధి పనులు చేసి ఉత్తమ నియోజకవర్గంగా రాష్ట్రంలో అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతున్న నియోజకవర్గం హుజూర్‌నగర్ అని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ పట్టణంలో సిఎం ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడుతూ కృష్ణానదిలో నీళ్ల లేకున్నా హుజూర్‌నగర్ ఆయకట్టుకు 15 రోజులు నీరిచ్చిన ఘనత సిఎం కెసిఆర్‌దన్నారు. మరో 5 రోజులు నీళ్ల విడుదల చేస్తే ఈ ప్రాంత రైతులను ఆదుకోవచ్చన్నారు. రూ.2 వేల కోట్లతో రైతు పక్షపాతి అయిన కెసిఆర్ అభివృద్ధి నిధులతో నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలకు లిఫ్ట్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో 50 తండాలను గ్రామపంచాయితీలుగా మార్పు చేశామన్నారు. గిరిజనులకు బంజారా భవన్ నిర్మించడంతోపాటు మఠంపల్లి రైల్వే స్టేషన్‌కు సంత్ సేవాలాల్ పేరు పెట్టామన్నారు. నియోజకవర్గంలోని జాన్‌పాడ్ దర్గా, మేళ్లచెరువు శివాలయం, మఠంపల్లి లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలకు యాదాద్రి అభివృద్ధి మాదిరిగా మార్చేందుకు నిధులు ఇవ్వాలని సిఎం కెసిఆర్‌ను కోరారు. అలాగే నియోజకవర్గంలో ఎక్కువ సంఖ్యలో ఉన్న యువత కోసం స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ కేంద్రాన్ని మంజూరు చేయాలని కోరారు. మరోసారి నియోజకవర్గ ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించి బి ఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు కృషి చేయాలని కోరారు.

**సిఎం సభ హైలైట్స్ ః**

- సిఎం కెసిఆర్ హుజూర్‌నగర్‌లో మధ్యాహ్నం 2.50ని.లకు హెలికాప్టర్ దిగారు
- సిఎం కెసిఆర్ 2.57 ని.లకు సభా ప్రాంగణానికి చేరుకున్నారు
- సిఎం కెసిఆర్ ప్రజలకు అభివాదం చేస్తున్నపుడు ప్రజల నుంచి కేరింతలతో మంచి స్పందన ఇచ్చారు
- సిఎం కెసిఆర్ సభ సందర్భంగా మిట్టపల్లి సురేందర్, కళాకారుల బృందం పాటలు, నృత్యాలు ఉర్రూతలూగించాయి
- సిఎం కెసిఆర్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని విమర్శించినప్పుడు ప్రజలు పెద్ద ఎత్తున చప్పట్లు కొట్టి మద్దతు తెలిపారు
- ధూం ..ధాం కళాకారుల పాటలకు ఎమ్మెల్యే సతీమణి రజిత సైదిరెడ్డి, మహిళ ప్రజా ప్రతినిధులు సభా వేదికపై నృత్యాలు చేశారు

## ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలిః జాయింట్ కలెక్టర్

**హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 31:**

ఐకేపీ, పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాస్ సూచించారు. మంగళవారం అనుముల మండలం పులిమామిడి ఐకేపీ సెంటర్, అదే విధంగా కనగల్ మండలం ఎస్.లింగోటం సెంటర్‌ను పరిశీలించి అనంతరం మాట్లాడుతూ రైతులు తాము పండించిన దొడ్డు రకం ఎఫ్ఏక్యూ ధాన్యాన్ని అరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని దీంతో ప్రభుత్వం అందించే మద్దతు ధర 2,203 రూపాయలు, గ్రేడ్-ఏ రకానికి అందించనున్నట్లు తెలిపారు. కేంద్ర నిర్వహకులు కూడా రైతుల సమాచార్థాన్ని ఎప్పిటికప్పుడు ట్యాబ్‌లో ఎంటర్ చేయాలని సూచించారు. ధాన్యం దిగుమతి చేసుకున్న మిల్లర్లు ట్రక్ షీట్లను వెంటనే సెంటర్ వారికి అందజేయాలన్నారు. వారి వెంట డీఎస్‌వో వెంకటేశ్వర్లు, డీఎం నాగేశ్వర్‌రావు, డీపీఎం బేనర్జీ, ఏపీఎం కళావతి, సీసీలు నర్సింహచారి, సైదయ్య, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్‌లో రాష్ట్రీయ ఏక్తా దివస్ ప్రతిజ్ఞ

**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ:**

రాష్ట్రీయ ఏక్తా దివస్‌ను పురస్కరించుకుని మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రతిజ్ఞ చేశారు. జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ కలెక్టరేట్ అధికారులు, సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. దేశ ఐకమత్యం, సమగ్రత, భద్రతను కాపాడడానికి అంకితభావంతో కృషి చేస్తానని, తోటి వారందరిలో ఈ భావనను పెంపొందించేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తానని, సర్దార్ వల్లబాయ్ పటేల్ దార్శనికతతో దేశానికి సమకూరిన అంతర్గత భద్రతను పటిష్టపర్చేందుకు తోడ్పాటును అందిస్తానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ మోతిలాల్, ఉద్యోగులు పాల్గొన్నారు.





# ఇంటి గృహ ప్రవేశ పూజలు చేయమని వెళ్తే..

## ఇంటికి దోషం.. నరదిష్టి ఉందని మాయమాటలతో

## శ్రీచక్రం పూజలు చేయాలంటూ ఇంట్లో ఉన్న బంగారంను ఉడాయించిన వ్యక్తుల అరెస్టు

### నిందితుల నుంచి బంగారం తనఖా చెట్టిన రశీదు, కారు స్వాదీనం

### ఇద్దరు వ్యక్తుల అరెస్టు

*చౌటుప్పల్, అక్టోబర్ 31 ప్రభాతవార్త*

మాయ మాటలు చెప్పి ఇంటికి దోషం ఉందని, ప్రత్యేక పూజలు చేస్తే తొలగిపోతాయని కట్టు కతలు చెప్పి ఇంట్లో ఉన్న సుమారు 30 తులాల బంగారు ఆభరణాలను అపహరించుకెళ్లిన దొంగ స్వాములను చౌటుప్పల్ పోలీసులు సోమవారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. పోలీస్ ఇన్స్ పెక్టర్ దేవేందర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని దేవలమ్మ నాగారంకు చెందిన కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి గ్రామంలో కొత్త_గా ఇంటి నిర్మాణం చేపట్టాడు. ఎల్లగిరి గ్రామంలోని ఓ ఆశ్రమంలో పూజారిగా ఉన్న పరషురామ్ చైతన్య స్వామి(40)ని ఆశ్రయించి పూజలు చేయాలన్నారు. వెంటనే స్పందించిన స్వామి బాదితుని ఇంటికి గత నెల 26న ఉదయం ఇంట్లో పూజలు చేస్తూ ఇంటికి దోషం, నరదిష్టి ఉందని దోణ సివారణ కోసం శ్రీ చక్ర వాస్తు పూజ చేయానలి తెలిపారు. ఇందుకోసం శ్రీచక్రంకు సరిపడా బంగారంను గారి చెంబులో వేయాలని చెప్పడంతో ఇంటి యజమాని తమ వద్ద ఉన్న ముడున్నర తులాల బంగారు ఉంగరాలు, రెండు వరుసల సుమారు 4 తులాల బంగారు పుస్తెల తాడు, అరతులం ఉంగరం, రెండున్నర తులాల బంగారు గుండు పూసల చైన్, రెండు తులాల రెండు జతల చెవి కమ్మలు, 7 గ్రాముల లాకెట్, 2 తులాల బంగారు చైన్, అరతులం బంగారం రింగు, 4 తులాల పుస్తెల తాడు, మూడు వరుసల మూడున్నర తులాల మిర్యాల గోల్డ్ చైన్, 12 గ్రాముల బంగారు చైన్, చౌకర్ బంగారం 3 తులాలు, ఇలా మొత్తం 30 తులాల బంగారంను రాగి చెంబులో వేశారు. వేసిన తర్వాత అంతా పది నిమిషాల పాటు బయటకు వెళ్లాలని చెప్పడంతో అందరు బయటి వెళ్లిపోయారు. ఆ సమయంలో రాగి చెంబులో వేసిన బంగారు ఆభరణాలను తాను వెంట తెచ్చుకున్న బ్యాగులో వేసుకుని అందులో రాగి వస్తువులను పెట్టిన తర్వాత వారిని ఇంట్లోకి రమ్మని చెప్పాడు. ఇప్పుడు పూజా పూర్తి అయ్యిందని, రాగి చెంబును 15 నుంచి 30 రోజుల తర్వాత ముట్టాలని, ముందు ముట్టితే హాని కలుగుతుందని చెప్పి అతడి వెంట తెచ్చుకున్న టిఎస్02ఇఎక్స్ 0005లో వెళ్లిపోయారు. ఈ నెల 27న రాగి చెంబును ఓపెన్ చేసి చూస్తే అందులో వేసిన బంగారు ఆభరణాలను కప్పించకపోగా రాగి వస్తువులు కన్పించడంతో ఒక్క సారిగా ఆశ్చర్యనికి గురై మోసపోయామని వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరిపిన పోలీసులు పరశురామ్ రామ చైతన్య స్వామితో పాటు అతడికి సహాయంగా వచ్చిన పొలుబోయిన వెంకట నాగేశ్వర్‌రావు(43)లను సోమవారం ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లాలో అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి అపహారణకు గురైన బంగారంను తానఖా పెట్టిన రశీదు, టిఎస్02 ఇఎక్స్ 0005 పార్చునర్ కారును స్వాదీనం చేసుకున్నామని సిఐ దేవేందర్ తెలిపారు. రాచకొండ పోలీస్ కమిషనర్ డిఎస్.చౌహాన్, అడిషనల్ కమిషనర్ తరుణ్ జోషి, డిసిపి రాజేష్ చంద్ర, ఎసిపి మొగిలయ్యల ఆదేశాల మేరకు పోఈఁస్ ఇన స్పెక్టర్ దేవేందర్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు ఛేదించారు. కేసును ఛేయదించిన పోలీసులను ఉన్నతాధికారులు అభినందించారు.

# ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విస్తృత దాడులు

**- 400 కేజీల బెల్లం, 10 లీటర్ల సారా స్వాధీనం**

**- 2 బైక్‌లు సీజ్**

**- పలు కేసులు నమోదు,**

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 31 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలో హనుమంతులగూడెంలో టివిఎస్ బైక్‌పై ఆకి వెంకటేశ్వర్లు బెల్లంను తరలిస్తుండగా పట్టుకొని అరెస్ట్ చేసి విచారించి సమాచారం ద్వారా నేరేడుచర్లకు చెందిన ఆత్కూరి సుబ్బారావుతో కలిసి తండాలకు బెల్లం తరలిస్తామని తెలపడంతో అతని గోడౌన్‌పై దాడిచేసి 400కేజీల బెల్లాన్ని స్వాధీనం చేసుకొని ఇరువురిపై కేసు నమోదు చేయడం జరిగింది. అలాగే కొత్తతండాకు చెందిన బాణోతు చందర్ హీరో గ్లామర్ బైక్‌పై 10 లీటర్ల సారా తరలిస్తుండగా పట్టుకొని అరెస్ట చేసి కేసు నమోదు చేసుకొని బైక్ సీజ్ చేయడం జరిగింది. అదేవిధంగా మఠంపల్లి మండలం మంచ్యాతండాకు చెందిన రూపావత్ మంగ్య ఇంటిపై డిటిఎఫ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడి చేసి 76 బీర్లు, 183 మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని కేసుమోదు చేయడమైంది. అలాగే రఘునాధపాలెంలో ఒక పాత ఇంట్లో దాచిన 50 మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని కేసు



నమోదు చేయడం జరిగిందని సిఐ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల కోడ్ ప్రారంభమైన దగ్గర నుంచి ఇప్పటి వరకు 2 ఆటోలు, 17 బైక్‌లు స్వాధీనం చేసుకోవడంతోపాటు 50కిపైగా కేసుల్లో సారా బెల్లం స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. జరిగిన దాడుల్లో ఎస్ఐ జగన్ మోహన్‌రెడ్డి, దివ్య, సిబ్బంది రవి, ప్రవీణ్,నాగయ్య, నాగమణి, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహాలక్ష్మి దేవాలయ ప్రతిష్ఠా మహోత్సవము

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త*




భక్తులకు సకల సిరులను ప్రసాదించే శ్రీ మహాలక్ష్మీ లమ్మవారి దేవాలయ ప్రతిష్ఠాపన మహోత్సవము మండలంలోని చిన్నతుమ్మలగూడెం శివారు స్వర్ణగిరి - కక్కిరేణి గ్రామ పంచాయితీ పరిధిలో నార్కట్‌పల్లి గ్రామస్థులు ఉండ్ర లింగారెడ్డి భాగ్యమ్మ దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు, శ్రీ రామదాసు సేవా సమితి కమిటి సభ్యుల ఆధ్వర్యంలో వైభవంగా జరుగనున్నందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్మాణ కమిటి సభ్యులు తెలిపారు.కొద్ది రోజుల క్రితం వారి ఆధ్వర్యంలోనే రామాలయ ం నిర్మితం కాగా ఇప్పుడు మహాలక్ష్మి ఆలయం ను నిర్మింపచేసి వారి భక్తిని చాటుకుంటున్నారు.ప్రతిస్ఠా మహోత్స వాలలో భాగంగా గురువారం నుండి కార్యక్రమాలు ప్రారంభం కాగా శనివారం అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ , ప్రతి రోజు విశేష పూజాది కార్యక్రమాలను ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు.

# నేడు సుదర్శన హోమం

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త*

రోహిణీ నక్షత్రంను పురస్క రించుకుని బుధవారం రోజున ప్రసిద్ధ హరిహర క్షేత్రం స్వయం భూ శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానము గోపలాయి పల్లిలో సుదర్శన హోమం తదుపరి అన్నప్రసాద వితరణ నిర్వహించబడునని, హోమములో పాల్గొనే వారు సాంప్రదాయ దుస్తులను ధరించాలని మరిన్ని వివరాలకు ఆలయంలో సంప్రదించాలని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరి దేవి దంపతులు మరియు ఆలయ మేనేజర్ నాగిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

*హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 31:*

అనుముల మండలం పాలెం, ఇబ్రహీంపేట గ్రామాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ ప్టాని వీడి కాంగ్రెస్‌లో చేరగా వారికి కాంగ్రెస్ పార్టీ సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి అహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎడమ కాల్వ వైస్ చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి, రావుల చినబిక్షం, కాకునూరి నారాయణగౌడ్, కుందూరు వెంకట్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, చల్లా మట్టారెడ్డి, రావుల రాంబాబు, పొదిల కృష్ణ, వెంపటి శ్రీనివాస్, పాంపాటి శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ ప్రక్రియ ఈవీఎం యంత్రాల పనితీరుపై అధికారులు అవగాహన కలిగి ఉండాలి

**-జిల్లా కలెక్టర్ హనుమంతు**

*భువనగిరి, ప్రభాతవార్త :*

పోలింగ్ ప్రక్రియ, ఈ వీఎం యంత్రాల పనితీరుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. మంగళవారం భువనగిరి పట్టణంలోని వెన్నెల కాలేజీలో భువనగిరి, ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధానంపై జరిగే రెండు రోజులు శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. జిల్లాలో ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు గాను 1005 ప్రిసైడింగ్ అధికారులకు, 1005 అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపరాఉ. ఎన్నికల నిర్వహణలో పీవో, ఏపీవో అధికారుల పాత్ర కీలకమని, పోలింగ్ రోజు నిర్వహించే విధుల పట్ల ఇవిఎం యంత్రాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రిసైడింగ్ అధికారుల హ్యాండ్ బుక్‌లోని ప్రతి అంశాన్ని తెలుసుకుని ఉండాలని, ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్‌బుక్‌లో సూచించిన విధంగా మొత్తం పోలింగ్ సామాగ్రిని సేకరించుకోవాలని, ఫారములు, కవర్స్, మెటీరియల్స్, మాక్ పోల్ సర్టిఫికేట్ ఇచ్చే విధానంపై, ఇవిఎం యంత్రాలలో క్లోజ్, రిజల్ట్, క్లియర్ వ్యవస్థలపై, వీవీప్లాట్, బ్యాలెట్ యూనిట్లలో ట్రబుల్ షూట్స్‌పై అవగాహన పొందాలని, మాక్ పోల్ సందర్భంగా కంట్రోల్ యూనిట్ బ్యాలెట్ యూనిట్లలో ఏదైనా పనిచేయకపోయినా దానిని మాత్రమే మార్చాలని, పోలింగ్ జరిగే సందర్భంలో మాత్రం ఏది పనిచేయకపోయినా అన్నింటికి మార్చాలని, ఈ సందర్భంగా మాక్ పోల్ తిరిగి నిర్వహించాలని కానీ ఒక్కొక్క అభ్యర్థికి ఒక ఓటును మాత్రమే వేయించాలని తెలిపారు. పోలింగ్‌కు 90 నిమిషాల ముందు మాక్‌పోల్ నిర్వహించాలని, మాక్ పోల్ సమయంలో కనీసం 50 ఓట్లు వేయాలని, నిర్ణీత సమయానికి పోలింగ్ ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఓటింగ్ గోప్యత నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని, బ్యాలెట్ గోప్యతను కాపాడే విధంగా ఓటింగ్ కంపార్ట్మెంట్‌లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ ప్రాంతం, ఓటర్ల వివరాలు తెలిపే నోటీసు బోర్డులు, ఫారం -7లో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాని పోలింగ్ స్టేషన్ బయట ప్రదర్శించాలని, ఓటర్లకు అవసరమైన సహాయం అందించడానికి బూత్ లెవెల్ ఆఫీసర్‌ల ద్వారా హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలింగ్ సందర్భంలో వచ్చే టెండర్ ఓటు, చాలెంజ్ ఓటు, టెస్ట్ ఓట్లపై అవగాహన పెంచుకోవాలని, పోలింగ్ పూర్తయిన తరువాత కంట్రోల్ యూనిట్‌లో క్లోజ్ బటన్ పోలింగ్ ఏజెంట్ల ముందు చేసి డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్‌లోని సూచనల ప్రకారం అన్ని పత్రాలను సీల్ చేయాలని తెలిపారు. శిక్షణా కార్యక్రమాలలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జీ.వీరారెడ్డి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్, అసెంబ్లీ స్థాయి ట్రైనర్స్ శిక్షణ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి, రిటర్నింగ్ అధికారి అమరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.



# ఓటమి భయంతోనే దాడులు

అడ్డగూడూరు ప్రభాతవార్త:



ఓటమి భయంతోనే కాంగ్రెస్, బిజెపీ కార్యకర్తలు బీఆర్ఎస్ నాయకులపై దాడులకు పాల్పడుతున్నారని బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లా , దుబ్బాక బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడి ఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వాయంలో దాడులకు తావులేదని, హింసతో ఏమీ సాధించలేరిన తెలిపారు. ఎన్నికల్లో ఓటమి భయంతో ప్రతిపక్షాలు ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో అలజడులు సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు.

# జిల్లా మహిళా సాధికారతపై అవగాహన కార్యక్రమం

మోత్కూర్ ప్రభాతవార్త:



మోత్కూర్ ప్రాజెక్ట్ మోత్కూర్ కేజీబీవీ పాఠశాలలో మంగళవారం జిల్లా మహిళా సాధికారత బృందం, సఖీ కేంద్రం విద్యార్థినీలకు చదువు యొక్క ప్రముఖ్యత, మహిళా సాధికారతాపై, లింగ సమానత్వం గురించి, గృహ హింస చట్టం, బాల్య వివాహాలు, ఆర్థిక అభివృద్ధి, ఆర్థిక స్వాతంత్ర్యం గురించి, అత్యవసర సమయంలో అవసరమయ్యే హెల్ప్‌లైన్ నెంబర్లు 181, 1098 వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత బృందం నిఖిత, భార్గవి, మనీషా, సఖీ సిబ్బంది రమాదేవి, పాఠశాల ప్రత్యేక అధికారి సీహెచ్.యాదమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# మోత్కూర్‌లో ఇందిరా గాంధీ వర్ధంతి

మోత్కూర్ ప్రభాతవార్త:



ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా మోత్కూర్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు కొనతం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. హరిత విప్లవం, పేదరిక నిర్మూలనకై కృసి చేసిన భారత దేశపు మొదటి మహిళ ప్రధానమంత్రి గరీబి హటావో అనే నినాదంతో దేశంలో నిరుపేద నిర్మూలనకు కృసి చేసిన ధీర వనిత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగొని రామచంద్రు గౌడ్, ఓబీసీ విభాగం మండల అధ్యక్షుడు కారుపోతుల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ నాయకులు కొప్పుల కరుణాకర్ రెడ్డి, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వెంకట్ కారు పోతుల, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు అవిశెట్టి కిరణ్, పట్టురి అంజయ్య, అన్నెపు నర్సింహ, ఉయ్యాల అంజయ్య, మొరిగాల మహంకాలి, దామరోజు సోమలింగా చారి, వళ్ళందాసు నవీన్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బందెల రవి, నిమ్మల రమేష్, కూరేళ్ల నర్సింహ, గుండు రాజేష్, తొంట నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరాగాంధీ 39వ వర్ధంతి

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం భారతదేశ మొదటి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ 39వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి నివాళుర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధారవత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి నరసింహులు, ఆలేరు ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు గడ్డమీది నిఖిల్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు పనగట్ల సుదర్శన్, మండల నాయకులు శిల్లా బిక్షపతి, జూకంటి ఆంజనేయులు, మరగొని ప్రవీణ్, దశపెల్లి రాజు, బీసీ ప్రధాన కార్యదర్శి పాముల బాలయ్య, మండల ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు ఒగ్గు శివ, మాదాపూర్ గ్రామశాఖ అధ్యక్షుడు ఇంద్రపాలకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ గోసుల వెంకటేష్, యూత్ ప్రెసిడెంట్ బద్రి సాయి, ఒగ్గు కృష్ణ, ఈర్ల వెంకటేష్, బూత్ ఇన్చార్జులు కావడి రమేష్, ఒగ్గు బిక్షపతి, రాగుల మధు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు మహాసభ జిల్లా అధ్యక్షుడిని సన్మానం చేసిన మండల బిఆర్ఎస్ నాయకులు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైనా తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన సుంకరి శెట్టయ్యను తుర్కపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వీ నిఖిల్, ఆలేరు నియోజకవర్గ సేవాలాల్ సంఘం అధ్యక్షుడు భూక్యా రవీందర్ నాయక్, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, సర్పంచులు పోగుల ఆంజనేయులు, కల్లూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఏసబోయిన రాజబోయిన రాజయ్య, ఏఎంసీ డైరెక్టర్లు గుంటి శ్రీశైలం, వెంకటేశం, ఎస్టీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్ నాయక్, నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్, నాయకులు కల్లూరి నరసింహారెడ్డి, పాండు, అన్నారంరాజు, కనకరాజు, పుల్లోల క్రాంతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు బిఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలు

తుర్కపల్లి ప్రభాతవార్త:



ఆలేరు గడ్డపైన ముచ్చటగా మూడోసారి గులాబీ జెండా ఎగిరేయ్యడమే లక్ష్యంగా, అభివృద్ధి పథకాలను వివరిస్తూ గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గడపగడపకు బిఆర్ఎస్ నాయకులు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రాజనర్సయ్య, ఉపసర్పంచ్ సీత రాజు, ఏఎంసి డైరెక్టర్ వెంకటేష్, పిఏసిఎస్ డైరెక్టర్ చంద్రమౌలి, మాజీ హరి నాయక్, మండల యూత్ అధ్యక్షులు జాలిగం కృష్ణ, ఆలేరు యువజన విభాగం ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, జనరల్ సెక్రటరీ మహాదేవుని భాను, సెక్రటరీలు సిద్దేంకి మహేష్, గంధం నాగరాజు, బిఆర్ఎస్‌వి మండల సెక్రటరీ జనరల్ గుళ్ళని వెంకటేష్, మాదాపూర్ యూత్ అధ్యక్షుడు ఎరుకల శ్రీకాంత్, మాదాపూర్ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు కోడూరి రాజు, బిఆర్ఎస్‌వి మాదాపూర్ అధ్యక్షుడు సీత రవి, బిఆర్ఎస్‌వి ఆలేరు కార్యదర్శి సనగళ్ల సతీష్, సీనియర్ నాయకులు సీత నారాయణ, కోడూరి ఆంజనేయులు పాల్గొన్నారు.




# వల్లబాయ్ పటేల్ అశయ సాధనకు కృషి చేద్దాం

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 31 ప్రభాతవార్త



ఉక్కుమనిషి, దేశ తొలి హోంమంత్రి సర్ధార్‌వల్లబాయ్ పటేల్ దేశ సమైఖ్యత, సమగ్రతకు అయన చేసిన సేవలు చిరస్మరణీయమని, అయన అశయ సాధన కొరకు అందరూ కృషి చేయాలని మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. మంగళవారం రాష్ట్రీయ ఏక్తాదివాస్ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏక్తాప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ దేశ అంతర్గత భద్రతకు అందరం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరద్వాజ్, టిఎ రేణుక, చారి, పృద్ధీ తదితరులు పాల్గొన్నారు

# దేశ సమైఖ్యత కొరకు కృషి చేయాలి

త్రిపురారం, అక్టోబర్ 31 ప్రభాతవార్త



దేశ సమైఖ్యత, సమగ్రత, అంతర్గత భద్రత కొరకు అందరూ కృషి చేయాలని ఎంపిడిఓ అలివేలుమంగమ్మ అన్నారు. మంగళవారం దేశ తొలిహోంమంత్రి సర్ధార్‌వల్లబాయ్‌పటేల్ జయంతి సందర్భంగా స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఏక్తాప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ తాటి శ్రీనివాస్, ఎపిఎం అశోక్‌కుమార్, ఉపాధి హామీ సిబ్బంది అలీ, బాలరాజు, కృష్ణ, టైఫిస్ట్ హానీపా, సిబ్బంది కలకొండ శివ, మంజుల,మణికంఠ, అశోక్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు కాంగ్రెస్ పార్టీ 6గ్యారెంటీలతో ప్రచారం

తుర్కపల్లి ప్రభాతవార్త:



మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలిపించాలని వీరారెడ్డిపల్లి ఎంపీటీసీ ఆధ్వర్యంలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వల్లెపు రమేష్, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మన్నే మహేష్, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పరుశరామ్, బీసీసెల్ ప్రధానకార్యదర్శి క్రాంతి కుమార్, వీరారెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పైసా నాగర్జున్, మాజీ వార్డ్ నెంబర్ వల్లెపు శ్రీనివాస్, ఓబీసీ కార్యదర్శి ధోనికాల బాబు, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు చింత కింది నర్సిములు, గ్రామ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేమరాజు, అలకుంట బాలనర్సయ్య, పోయిలా నగేష్, రామగోని మహేష్, అలకుంట అరవింద్, బేతల సాయి, దేవి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడాలి

పెన్‌పహాడ్, అక్టోబర్ 31, ప్రభాతవార్త:



ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాటతప్పి 9 సంవత్సరాలు ప్రజలను మోసం చేసి పాలన సాగిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని బీజేపీ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా మండల పరిదిలోని గాజుల మల్కాపురం, చీదెళ్ల, తంగెళ్లగూడెం, చెట్లముకుందాపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 సంవత్సరాల బీఆర్ఎస్ పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారని, కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. పేద వారి సొంత ఇంటి కల ముఖ్యమంత్రి కేసీఆర్ నెరవేర్చలేదు ఎమ్మెల్యేగా నాకు ఒక్క అవకాశం ఇవ్వండి అవినీతి రహిత పాలననూ సూర్యాపేట ప్రజలకు అందిస్తానని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తేనే పేదవారి సొంత ఇంటి కల నెరవేరుతుందని సూర్యాపేటకు రైల్వే రావాలన్నా, నిరుద్యోగుల ఉపాది కొరకు పరిశ్రమలు తీసుకురావాలన్న సూర్యాపేటలో భారతీయ జనతా పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సలిగంటి వీరేందర్, మండల అద్యక్షులు పోకల రాములు, మండల మహిళా అద్యక్షురాలు మామిడి సంధ్యా, ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి మదు, కట్కూరి కపిల్‌రెడ్డి, చెన్ను రమణారెడ్డి, రంగినేని విజయకుమార్, శ్రీనివాస్‌రెడ్డి, వెన్న సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే హత్య రాజకీయాలకు తెర లేపిన కాంగ్రెస్ పార్టీ

మోత్కూర్ ప్రభాతవార్త:



బీఆర్ఎస్ పార్టీని ఎదుర్కనే దమ్ము ధైర్యం లేక కాంగ్రెస్ పార్టీ హత్య రాజకీయాలకు తెరలేపిందని, సోమవారం మెదక్ పార్లమెంట్ సభ్యుడు, దుబ్బాక బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిని రాజకీయంగా ఎదుర్కనే దమ్ము లేక కత్తితో పొడిచి హత్య చేయాలని చూసిన కాంగ్రెస్ పార్టీ దమ్ముంటే ప్రజా క్షేత్రంలో తేల్చుకోవాలి తప్ప హత్య రాజకీయాలు చేసి గెలవాలి అనుకోవడం చేతగణితనానికి నిదర్శనం అని, రేపు జరగబోయే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చెయ్యడానికి సిద్ధంగా ఉన్నారని, తెలంగాణను ప్రజా స్వామ్య యుతంగా ఉండే విధంఆ మరొక్కసారి బీఆర్ఎస్‌కే పట్టం కట్టి కేసీఆర్‌ను సీఎంగా చూడలనుకుంటున్నారని, కేసీఆర్‌ను సీఎంగా చూడాలని తెలంగాణ ప్రజలు నిర్ణయించుకున్నారని, ఈ క్రమంలో ఎవరెన్ని కుట్రలు పన్నిన పచ్చని రాష్ట్రంలో చిచ్చు పెట్టాలనుకున్న తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని పాతాళంలోకి తొక్కడానికి సిద్ధంగా ఉన్నారని మోత్కూర్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పొన్నబొయిన రమేష్ హెచ్చరించారు. ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకొని ప్రజా క్షేత్రంలో కొట్లాడాలని మోత్కూర్ మండల బీఆర్ఎస్ శ్రేణులు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మండల రైతు బంధు సమితి అధ్యక్షులు కొండ సోమల్లు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్, మాజీ ఎంపీటీసీ పానుగళ్ల విష్ణుమూర్తి, పనుకబండ సర్పంచ్ బత్తిని తిరుమలేష్, మూషిపట్ల గ్రామశాఖ అధ్యక్షుడు నేర్లకండి మచ్చగిరి, యూత్ మండల ప్రధాన కార్యదర్శి ధనుంజయ్, యూత్ నాయకులు గుగ్గిళ్ల కృష్ణ, మచ్చగిరి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కడకంచి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే సునీత

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

ఆత్మకూరు మండల కేంద్రంలోని కడకంచి బిక్షపతి గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యతో సోమవారం సాయంత్రం సమయంలో అకాల మరణం చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి రూ.5వేలు వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. భవిస్యత్ కార్యాచరణలో వారి కుటుంబానికి ఏలాంటి సహాయ సహకారాలు అయినా అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బిసు చందర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు కోరె వెంకన్న, స్థానిక ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, కురుమ సంఘం రాష్ట్ర నాయకులు కోరె బిక్షపతి, యాస ఇంద్రారెడ్డి, తోటి వెంకటేశ్వర్లు, నాతి రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి, మైనార్టీ కోఆప్షన్ మెంబర్ ఎండి.అజీముద్దీన్, నాతి బిక్షపతి, పాశం ప్రభాకర్, నాతి స్వామి, మోహన్ రెడ్డి, గట్టు అశోక్, కదిరె నవీన్, బీరయ్య, ఎలేందర్, వెంకన్న, సత్తయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## తనిఖీలో పట్టుబడ్డ భారీ నగదు

ఆలేరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త:




ఆలేరు చెక్ పోస్టు వద్ద కోటి 26 లక్షల రూపాయల సీజ్, సెంట్రల్ బ్యాంక్ ఇండియాకు సంబంధించిన వరంగల్ నుండి హైదరాబాద్‌కు వెళ్తున్న క్రమంలో మంగళవారం చెక్ పోస్టు వద్ద తనిఖీ చేస్తుండగా కోటి 26 లక్ష రూపాయలకు ఎలాంటి ఆధారాలు లేనందున పోలీసులు సీజ్ చేశారు.

## బీఎస్పీ పార్టీని ఆదరించాలి

పెన్‌పహాడ్, అక్టోబర్ 31, ప్రభాతవార్త:



బీఎస్పీ పార్టీని ఆదరించి ఆ పార్టీ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్యనే గెలిపించాలని మండల పరిధిలోని అనంతారం గ్రామంలో పార్టీ మండల అద్యక్షులు బీమ్‌సింగ్ నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ బహుజనులపై మేలైన పార్టీని బహుజనుల అభివృద్ధి చెందాలంటే ఇంటింటికి మ్యానిఫెస్టో అందించి వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎడ్ల మహేష్, మామిడి వెంకటేశ్వర్లు, కొత్త శేఖర్,, బాలనర్సింహా, సాయి, వినయ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్‌పహాడ్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ

పెన్‌పహాడ్, అక్టోబర్ 31, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషను జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డే మంగళవారం రోజున సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో ఉన్న మండల బౌగోళిక మ్యాప్‌ను, మండల పరిధిలో నమోదౌతున్న నేరాల తీరుతెన్నులు, కేసులు దర్యాప్తు, కేసుల చేదనను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ అత్యాధునికమైన సిసిటివి కెమెరాలను ఏర్పాటును పెంచాలని ఆదేశించారు. ఎన్నికల వేళ గ్రామాల్లో అలజడులు జరగకుండా ఎన్నికల నియమ నీయమనిబందనలపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్నికల నిధులపై సమీక్షించి సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎన్నికల నియమావళి అమలులో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మండల శివారులో ఉన్న గ్రామమైన దూపహాడ్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్‌ను పరిశీలించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ అధికారి రాజేష్, సీఐ అశోక్, ఎస్ఐ నర్సింగుల వెంకన్నగౌడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్‌కి బ్రహ్మారథం పడుతున్న ప్రజలు

ఆలేరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచారంలో బాగంగా గ్రామ గ్రామాన ప్రజలు హస్తం గుర్తుకు భ్రమరతం పడుతున్నారని ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం రోజున ఆలేరు మండల కేంద్రంలో మంతపురం, శల్పనాపురం, గొలనుకొండ, తూర్పుగూడెం, కొల్లూరు మందనపల్లి, టంగుటూరు, శారాజిపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ కార్డుల సంక్షేమ పథకాలను ప్రజలు ఆకర్షితులైతున్నారని, ఇందిరమ్మ రాజ్యంతోనే సబండ వర్గాలకు సంక్షేమం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటి విడతలోనే నియోజకవర్గ ప్రజల సమస్యలు పరిష్కరిస్తానని, ఆలేరులో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు, ఎంపీపీ గందమాల అశోక్, ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎగ్గిడి శ్రీశైలం, పెరపు స్వామి, రాములు, సతీష్, వల్లపు ఉప్పలయ్య, పర్రె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సమైఖ్యత దినోత్సవం

సూర్యాపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయం నందు మంగళవారం జాతీయ సమైఖ్యత దినోత్సవాన్ని ఎస్పీ రాహుల్‌హెగ్డే ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు సర్దార్ వల్లబాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సిబ్బందితో ఏక్తా దివాస్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని అక్టోబర్ 31ని రాష్ట్రీయ ఏక్తా దివాస్‌గా పిలుస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ డీఎస్పీ శ్రీనివాస్, సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, ఎస్ఐ లు ఐలయ్య, కుషలవ, ఆర్ఎస్ఐ సాయిరాం, ఎస్పీ సీసీ సందీప్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు బెయిల్ పట్ల హర్షం

మునగాల, అక్టోబర్ 31, ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బెయిల్ ఇచ్చిన సందర్భంగా, మండల పరిధిలోని నరసింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారలు డాక్టర్ వేమూరి సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చంద్రబాబును స్కిల్ డెవలప్మెంట్ కేసులో అక్రమంగా అరెస్టు చేసి 53 రోజులైనప్పటికీ కూడా మంగళవారం వరకు ఎలాంటి ఆధారాలు చూపించలేకపోయింది. కావున నిజం గెలుస్తుంది, న్యాయం గెలుస్తుంది, ఎప్పుడైనా చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా నిరాపరాదిగా సమాజంలో ఉన్నతమైన విలువలతో ఉన్న వ్యక్తిగా గత 53 రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో భారతదేశంలో ప్రపచంలోనే అనేక దేశాల్లో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకి నిరసనలు తెలియచేస్తున్నారు. ఏది ఏమైనా చంద్రబాబు నాయుడి ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని హైకోర్టు బెయిల్ మంజూరు చేయడం సంతోషకరమని తెలిపారు.

# మండల కేంద్రంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు

**మోటకొండూర్,అక్టోబర్ 31, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ యొక్క ఆరు గ్యారెంటీలను పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆలేరు నియోజకవర్గం ఇంచార్జ్ బీర్ల ఐలయ్య చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీ గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు అనంతుల నవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం విస్తృతప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీఫ్లోర్ లీడర్ కొంతం మోహన్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్, గ్రామశాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి శ్రీనివాస్ మాజీ సర్పంచ్ బుగ్గ శ్రీశైలం, మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు రేగు చంద్రశేఖర్, సీనియర్ నాయకులు భ్కారుని రఘునాధరాజు, భూమండ్ల శ్రీనివాస్, బల్ద వెంకటేష్, బాల్ద సిద్దులు, బాల్దా విట్టల్, భూమండ్ల నరేందర్, గాజుల వెంకటేష్, రేగు రమేష్, ఎన్‌ఎస్‌యూఐ భూమండ్ల బంగారి, బాల్ద రాజు, బుద్ద సిద్దులు,



భూమండ్ల ఇస్తారి, వంగ శివకుమార్, వట్టిపల్లి మధు, బాల్ద శ్రీశైలం, అద్దమడుగు నాగరాజు, కొండ మహేష్, గడ్డం మహేష్, పల్లె పవన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్‌గా సామల

**భువనగిరి ప్రభాతవార్త:**

భువనగిరి మున్సిపాలిటీలోని రాయిగిరికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఢిల్లీ, మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలలో టిఓటి ట్రైనింగ్ విజయవంతం చేసుకున్న సామల రవీందర్‌ను యాదాద్రి భువనగిరి జిల్లా సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్‌గా ఆల్ ఇండియా సేవాదళ్ ఇండియా సేవాదళ్ ప్రధాన కార్యదర్శి సంగ్రామ్ తోడియా తెలంగాణ రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్, హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆల్ ఒడియా సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్ లాల్ జి ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడైన సామల రవీందర్‌కు యాదాద్రి భువనగిరి కాంగ్రెస్ జిల్లా సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్‌గా నియమామిక పత్రాన్ని వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సామల రవీందర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని నా నియామాకమె నిదర్శనమని అన్నారు. నియామకానికి సహకరించిన ఆల్ ఇండియా సేవాదళ్ చీఫ్ లల్ జి, సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు జితేందర్, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ డిసిసి కుంభం అనిల్ కుమార్ రెడ్డి, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, టీపీసీసీ డెలిగేట్ మెంబర్ తంగేలపల్లి రవికుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో గ్రామ గ్రామాన సోనియాగాంధీ ప్రవేశపెట్టిన



6 గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని అన్నారు. రాహుల్ గాంధీ, ఆల్ ఇండియా ప్రెసిడెంట్ మల్లికార్జున ఖార్గే, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్రల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకొచ్చే దిశగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి.వాజిద్, ఏ.నరసింహ, రమేష్, ఈ.యాదగిరి, బత్తిని జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**

కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తుర్కపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న ప్రచారాన్ని ఓర్వలేక, ప్రచారంలో ముందస్తుగా ఉన్నారని, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి చేయడం దుర్మార్గపు చర్య అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే కరువయ్యారని అన్నారు. ఇట్టి చర్యకు రాష్ట్ర అధ్యక్షుడు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. ఇంకొక్కసారి ఇలాంటి చర్యలు జరిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ద్వారా హెచ్చరిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలాన్ని 10 క్లస్టర్‌లుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలంలో నవంబర్ ఐదు నుండి ఎమ్మెల్యే ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల



వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వి నిఖిల్, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, సర్పంచ్‌లు పోగుల ఆంజనేయులు, కల్లూరి ప్రభాకర్‌రెడ్డి, ఆలేరు నియోజకవర్గ సేవాలాల్ సంఘం అధ్యక్షుడు భూక్యరవినాయక్, మాజీ ఎంపీపీలు బోరెడ్డి రాంరెడ్డి, బబ్బురి రవీంద్రనాథ్‌గౌడ, మాజీ ఎంపీటీసీ ఏసబోయిన రాజయ్య, ఏఎంసీ డైరెక్టర్‌లు గుంటి శ్రీశైలం, వెంకటేశం, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్‌నాయక్, నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్, నాయకులు కల్లూరి నరసింహారెడ్డి, పాండు, అన్నారం రాజు, కనక నాగరాజు, పుల్లోల క్రాంతి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కుంభం గెలుపుపె విస్తృత ప్రచారం

**వలిగొండ, ప్రభాతవార్త :**



భువనగిరి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి గెలుపుకై ఆయన తనయుడు కుంభం శ్రీరాంరెడ్డి, సోదరి విజయలక్ష్మిలు సోమవారం మండలంలోని వేములకొండ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ తన తండ్రిని గెలిపించాలని తనయుడు, తన అన్నను గెలిపించాలని సోదరి ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. సోనియాగాంధీ ఇచ్చిన 6 గ్యారెంటీలతో పాటు తమ సొంత నిధులు కూడా వెచ్చించి మండలాన్ని అభివృద్ధి పరుస్తామని, నిరంతరం ప్రజల సమస్యలు తీరేనందుకు వలిగొండలోనే ఉండి, నిరంతరం క్షేత్రస్థాయి పరిశీలన చేసి అండగా ఉంటామని అన్నారు. ఒక్కసారి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి చెయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, మహేందర్, రాములు, రసూల్, వెంకన్న, పాల్గొన్నారు.

# రాబోయేది ఇందిరమ్మ పాలనే

**వలిగొండ, ప్రభాతవార్త :**

దేశంలోను, రాష్ట్రంలోను రాబోయేది ఇందిరమ్మ పాలనేనని భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఇందిరాగాంధీ పాలనలోనే పేద ప్రజలను గుర్తించి ఇండ్లు, భూములు ఇచ్చి వారి అభివృద్ధికి పాల్పడినదని, బీద ప్రజల అభివృద్ధి పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. రాబోయేది అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్‌రాజ్, మండల, పట్టణ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, జడ్పీటీసీ వాకిటి పద్మఅనంతరెడ్డి, కుంభం విద్యాసాగర్‌రెడ్డి, పబ్బు ఉపేందర్‌బోస్, స్థానిక సర్పంచ్ బొళ్ళ లలిత శ్రీనివాస్, బత్తిని లింగయ్య సహదేవ్, సైదులు, రవీందర్, పర్వతం నర్సింహా, పల్లెర్ల రాజు, గరిసె రవి, కాసుల వెంకన్న, కొండూరు సాయి, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.




# గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**మోటకొండూర్,అక్టోబర్ 31, ప్రభాతవార్త :**



ఆలేరు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి కారుగుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొట్ల యాదయ్య అన్నారు. ఈ సందర్భంగా బొట్ల యాదయ్య మాట్లాడుతూ .. కేసిఆర్ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకు శ్రీరామరక్ష కేసిఆర్ సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబం లబ్ధి పొందిందని అన్నారు. ఆలేరులో కేసిఆర్ ప్రజా ఆశీర్వాద సభకు తరలి వచ్చిన ప్రజలను చూసి ఆ రోజే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి విజయానికి సంకేతం అని అన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న బీఆర్ఎస్ పార్టీ మెనిఫెస్టోలోని పథకాలను గడపగడపకు వివరించాలన్నారు. ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం చేసేందుకు మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా సర్ధార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు



**మోటకొండూర్,అక్టోబర్ 31, ప్రభాతవార్త :**

భారతదేశపు ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్ధార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిభాపూలే బీసీ బాలికల గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం సర్ధార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక సంఘటనకు ఖండిచిన బీఆర్ఎస్ నాయకులు

**మోటకొండూర్,అక్టోబర్ 31, ప్రభాతవార్త :**



మోటకొండూర్ దుబ్బాక ఎన్నికల ప్రచారంలో ఈ నెల 30న దుబ్బాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన దాడిని మోటకొండూర్ బీఆర్ఎస్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ బాల్ద లింగం, గ్రామశాఖ అధ్యక్షుడు భూమండ్ల సుధీర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రజాస్వామ్యంలో వ్యక్తులపై భౌతిక దాడులు సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో.ఆప్షన్ సభ్యుడు యం.డీ.బురాన్, బొట్ల నరసింహా, కొల్లూరి మల్లేష్, అమ్మనబోలు ఎంపీటీసీ పొలేపల్లి జ్యోతిస్వామి, కొంపెల్లి నరసింహా, బొట్ల ప్రశాంత్, బొట్ల రమేష్ బుగ్గ నాగరాజు, కొండమడుగు నరసయ్య పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఐక్యత దినోత్సవం

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 31 (ప్రభాతవార్త)

నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దివంగత మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతిరోజున మంగళవారం జాతీయ ఐక్యత దినోత్సవాన్ని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, డ్రాయింగ్, పాటల పోటీలునిర్వహించారు. గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ జి.లక్ష్మయ్య, లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డిలు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశానికి ఉప ప్రధానిగా, హోం మంత్రిగాఈ దేశంలో 550కిపైగా సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి దేశానికి అంతర్గత భద్రతను ఏకత్వాన్ని తెచ్చిన



గొప్ప నాయకుడని ఈ దేశ స్వాతంత్ర్యానికి పోరాడిన గొప్ప వ్యక్తి అతనిని స్ఫూర్తిగా తీసుకొని మనందరంభారతదేశ ఐక్యతకు నడుం బిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జిలకర రామస్వామి, ఉపాధ్యక్షులు కె.సూర్యనారాయణరెడ్డి, జి.సత్యనారాయణ, క్లబ్ మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాస్, సభ్యులు సిహెచ్.విశ్వనాథ్, కళాశాల అధ్యాపకులు ఎస్.మాధవి, కె.సత్యనారాయణరెడ్డి, కె.శ్రీనివాస్, జి.సునీత తదితరులు పాల్గొన్నారు.




# శ్రీపంచముఖ ఆంజనేయస్వామి సన్నిధిన ఘనంగా చాలీసాపారాయణములు

మేళ్ళచెరువు అక్టోబర్ 31 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామివారి ఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమా చాలీసాపారాయణములు, సింధూరముతో అలంకరణ, తమలపాకులతో అర్చనలు, అభిషేకములు, హారతులు, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ శెట్టి రాజకుమార్, సుదర్శనం మోహనకృష్ణమాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలిన బిఆర్ఎస్ శ్రేణులు

చింతలపాలెం అక్టోబర్ 31 (ప్రభాతవార్త)



హుజూర్‌నగర్‌లో మంగళవారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సభకు చింతలపాలెం మండలకేంద్రంతోపాటు ప్రతి గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మహిళలు, ప్రజల వేలాదిగా తరలి వెళ్లారు. తెలంగాణ అభివృద్ధి ప్రదాత సిఎం కెసిఆర్ అంటూ ..మళ్లీ కారే కావాలి, సారే రావాలి అంటూ ముక్తకంఠంతో నినాదాలు చేశారు. మేమంతా నియోజకవర్గ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, కెసిఆర్ వెంటే ఉంటాం అంటూ భారీ బైక్ ర్యాలీతో యువత బయలుదేరి వెళ్లారు. జై కెసిఆర్, జై బిఆర్ఎస్, జై తెలంగాణ అనే నినాదాలతో గ్రామాలన్నీ సమావేశానికి వెళ్లే రహదారులన్నీ జనసంద్రంగా మారిపోయింది.

# సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా నాయకుల ముందస్తు అరెస్ట్

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 31 (ప్రభాతవార్త)



హుజూర్‌నగర్‌లో మంగళవారం జరుగుతున్న ముఖ్యమంత్రి కెసిఆర్ పాల్గొనే ఆశీర్వాద భారీ బహిరంగ సభను అడ్డుకోవడానికి ప్రయత్నం చేసిన సిపిఐఎంఎల్ ప్రజాపంథా హుజూర్‌నగర్ నియోజకవర్గ నాయకులను నేరేడుచర్ల పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా నాయకులు సయ్యద్ హుస్సేన్, వాసా కరుణాకర్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఇంజమూరి చంద్రయ్య తదితరులు ఉన్నారు.

# నేరేడుచర్లలో ఆధార్‌కేంద్రం లేక ప్రజల ఇక్కట్లు

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 31 (ప్రభాతవార్త)

నేరేడుచర్లలో ఆధార్ నవీకరణకు కేంద్రం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. ఇప్పటివరకు స్థానిక గ్రామీణ వికాస్ బ్యాంకులో ఒక్కటేఆధార్‌కేంద్రం ఉండటంతో ప్రజలు తెల్లవారుజామునుండే పడిగాపులు కాస్తూ వేచి చూస్తూ ఏదో విధంగా కాలయాపన జరిగినా ఆధార్ నవీకరణ చేసుకునే అవకాశం ఉండేది. ఇటీవల ఈ కేంద్రం కూడా మూసివేయడంతో ఆధార్ నవీకరణకు ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. గతంలోగతంలో మీసేవా కేంద్రంలో ఆధార్‌కార్డులో మార్పులు, చేర్పులు చేసేవారు. ప్రభుత్వం ఆపరేటర్‌ను ఇవ్వకపోవడంతో ఆధార్ సేవలు అందించలేకపోతునా ్నరు. ఇతర మండలాలు, పట్టణాల్లో, పోస్టాఫీసుల్లో ఆధార్ సేవలు కొనసాగిస్తున్నప్పటికీ నేరేడుచర్ల పోస్టాఫీస్‌లో సాంకేతిక సమస్య రావడంతో సేవలందించలేకపోతున్నారు. దీంతో గ్రామీణ వికాస్ బ్యాంక్ శాఖలో మాత్రమే ఆధార్ సేవలు కొనసాగుతుండగా ప్రతిరోజు 30నుంచి 40 మందికి మాత్రమే సేవలందిస్తుండేది. ఈ కేంద్రం కూడా పనిచేయకపోవడంతో మార్పులు, చేర్పుల కోసం నవీకరణ చేయించుకోలేక వృద్ధులు, పిల్లలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ప్రస్తుతం తెల్లరేషన్ కార్డులో ఉన్న లబ్దిదారులు ఈ కేవైసి చేసుకొని వేలిముద్రలు వేయాల్సి ఉండటం, ఇతర అవసరాల కోసం నవీకరణచేసుకోలేకపోతున్నామని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు ఆధార్ కార్డులు తీసుకొని దీర్ఘకాలం అయినందున నవీకరణ చేసుకోవలసిన పరిస్థితి నెలకొంది. ఫోన్ నెంబర్ల లింక్ చేసుకోవడం, ఇంటి చిరునామా మార్పు, నూతన వేలిముద్రల నమోదు తదితరాలు చేసుకోవలసి రావడంతో ప్రజలు ఇతర మండలాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. నేరేడుచర్ల మేజర్ గ్రామ పంచాయితీ నుండి మున్సిపాలిటీగా ఏర్పడినప్పటికీ కనీసం ఆధార్‌కేంద్రం లేకపోవడం వలన పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. నేరేడుచర్ల మున్సిపాలిటీతోపాటు మండల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఆధార్ కేంద్రంఏరా ్పటు చేయాలని స్థానికులు, ఉన్నతాధికారులను కోరుతున్నారు.

# ప్రజా ఆశీర్వాదసభకు భారీగా తరలిన బిఆర్ఎస్ శ్రేణులు

మఠంపల్లి అక్టోబర్ 31 (ప్రభాతవార్త)



మండలంలోని వివిధ గ్రామాలతోపాటు మండలకేంద్రం నుండి హుజూర్‌నగర్‌లో నిర్వహిస్తున్న ప్రజా ఆశీర్వాదసభకు ముఖ్యమంత్రి విచ్చేస్తుండటంతో పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు హుజూర్‌నగర్‌కు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని ప్రధాన రహదారి వద్ద బిఆర్ఎస్ నాయకులు జడ్పిటిసి బాణోతు జగన్‌నాయక్, మఠంపల్లి సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు గుండా బ్రహ్మారెడ్డిలు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నాడని తెలంగాణ ప్రజలు రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచా ్చరు. పేదలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందడం వల్లే ప్రజలు బిఆర్ఎస్‌కు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని కార్యకర్తలు, పార్టీ నాయకులు సమన్వయంతో పని చేసి ఎమ్మెల్యే సైదిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు

# ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన జడ్పిటిసి రాపోలు నర్సయ్య

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 31 (ప్రభాతవార్త)



నేరేడుచర్ల జడ్పిటిసి రాపోలు నర్సయ్య మంగళవారం బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరగా నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కెప్టెన్ నలమాదఉత్తమ్‌కుమార్‌రెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. హుజూర్‌నగర్‌లో ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీర్వాద సభ జరుగుతుండగా మరొకవైపు బిఆర్ఎస్ పార్టీకి చెందిన జడ్పిటిసి రాపోలు నర్సయ్య కాంగ్రెస్ పార్టీలో చేరడం చర్చనీయాంశమైంది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చినవెంకటరెడ్డి, కౌన్సిలర్ బచ్చలకూరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్ట్‌లు సరికావు

చింతలపాలెం అక్టోబర్ 31 (ప్రభాతవార్త)



అక్రమ అరెస్ట్‌లు సరికావు అని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ పట్టణంలో ముఖ్యమంత్రి కెసిఆర్ హాజరు కానున్న బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభను కాంగ్రెస్ నాయకులు అడ్డుకుంటారని ముందస్తు అరెస్ట్ చేయడం సరైందికాదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని కాంగ్రెస్ నాయకులను పోలీసులు అక్రమ అరెస్ట్‌లు చేసి కేసులు బనాయించి ఇబ్బందుల పాలు చేస్తున్నారని పోలీసుల తీరును దుయ్యబట్టారు. ఈ దుర్మార్గపు పాలన అంతమవ్వాలంటే రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీఅధికారంలోకి రావాలన్నారు. అరెస్ట్ అయిన వారిలో యూత్ అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, యూత్ ప్రధాన కార్యదర్శి సురేందర్, రాజశేఖర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, రాజు ఉన్నారు.

# ఘనంగా ఇందిరాగాంధీ జయంతి



నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 31 (ప్రభాతవార్త)

స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి దివంగత ఇందిరాగాంధీ 35వ వర్ధంతిని నేరేడుచర్ల పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుకొణతం చిన వెంకటరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు బచ్చలకూరి ప్రకాష్, రణపంగ నాగయ్య, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు జంగిలి వెంకటేశ్వర్లు, పాండునాయక్, సహకార సంఘ డైరెక్టర్ తాళ్ల సురేష్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సైదానాయక్, ఇస్తియాక్, కొప్పుల శ్రీను, గజ్జల కోటేశ్వరరావు, మచ్చ శ్రీను, ఇనపాలపిచ్చిరెడ్డి, కత్తి శ్రీనివాస్‌రెడ్డి, గుంటూరు శ్రీను, నాగరాజు, చందమళ్ల శ్రీను, రజాక్,

# కార్మికులకు అండ ఏఐటియుసి జెండా

కొండమల్లేపల్లి 31 ప్రభాతవార్త

కార్మికుల హక్కుల కోసం ఏఐటియుసి నిరంతరం అండగా ఉండి పోరాడుతుందని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఏఐటియుసి 104వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఏఐటియుసి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఏఐటియుసి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఏఐటియుసి జెండాను దేవేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ 1920, అక్టోబర్ 31న ఏఐటియుసి ముంబాయిలో ఆవిర్భవించడం జరిగిందని అన్నారు. దేశానికి పూర్తి స్వాతంత్రం కావాలని బ్రిటిష్ వారిపై ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసింది ఏఐటియుసి మాత్రమేనని అన్నారు. కార్మిక హక్కులను సాధించడం కోసం దేశంలో ఏర్పడ్డ మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి అన్నారు. కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్




చేశారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అసంఘటిత సంఘటిత కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు వస్కుల శ్రీను, ఏఐటియుసి మండల అధ్యక్షులు సోమ్లా, మండల కార్యదర్శి ఆకులపల్లి వెంకటయ్య, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు బుతరాజు దాసు, గిరి, యేసు, వెంకటయ్య, చందు, నందు, హతిరాం, శేఖర్, యాదయ్య, లక్పతి, నరేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సమైక్య దినోత్సవం

తిరుమలగిరి సాగర్, అక్టోబరు 31, ప్రభాతవార్త:



ఐసీడీఎస్ అనుముల ప్రాజెక్టు పరిధిలోని తిరుమలగిరి సాగర్ మండల కేంద్రం అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జాతీయ సమైక్య దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సీడీపీవో గంధం పద్మావతి మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో సర్దార్ వల్లభాయ్‌పటేల్ చేసిన సేవలు మారువలేనివన్నారు. జాతి ఐక్యత కోసం కలిసి మెలిసి ఉండాలని, భారతదేశ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కళావతి, రమణ, జ్యోతి, రాణి, పాపమ్మ తదితరులు ఉన్నారు.

# బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు ఇందిరాగాంధీ

నాగారం 31 ప్రభాతవార్త



బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు ఇందిరా గాంధీ అని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎలిమకంటి సోమయ్య అన్నారు. మండల కేంద్రంలోని నాగారం ఎక్స్ రోడ్డులో భారత తొలి మహిళ ప్రధాని ఇందిరాగాంధీ 39వ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఇందిరాగాంధీ భారతదేశ తొలి మహిళ ప్రధానిగా పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎలనలేని కృషి చేశారని అన్నారు. దేశంలో గరీబ్ హటావో, 20 సూత్రాల ప్రణాళిక, రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయకరణ లాంటి అనేక సంస్కరణలు తీసుకొచ్చి దేశ సమగ్రతను కాపాడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ నాయకులు నాతి వీరమల్లు, వెంకటభిక్షం, కడారి సోమయ్య, బుక్క శ్రీను, బిక్కి శ్రీను, ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షుడు ప్రవీణ్, మహంకాళి, ఎస్.కె.వలీ, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సాయికుమార్, విజయ్, సంపత్, వేణు, కర్ణాకర్, హుస్సేన్, పాషా, అక్బర్‌పాషా, షాబాస్, అఫ్సర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 31 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని గరిడేపల్లి మండలం మంగాపురంకు చెందిన 25 కుటుంబాలు అలాగే హుజూర్‌నగర్ మండలంలోని శ్రీనివాసపురం పట్టణంలోని 11, 12 వార్డులకు చెందిన పలు పార్టీలకు చెందిన వారు నల్లగొండ ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో ఆ పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో బత్తిని నర్సింహారావు, చవగాని నారాయణ, లక్ష్మీనారాయణలతోపాటు 25 కుటుంబాల వారుచేరగా కార్య క్రమంలో ఐఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్, గరిడేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు గుండు రామాంజిగౌడ్, ఎంపిటిసి బాల్దురి సందీప్, కౌన్సిలర్ విజయ వెంకన్న, చామకూరి శ్రీధర్‌గౌడ్. గుండు శంభయ్య, వెంకన్న, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేశం కోసం ప్రాణాలు వదిలిన గొప్ప నాయకురాలు ఇందిరాగాంధీ

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 31 ప్రభాతవార్త



భారతదేశ సేవలో తన ప్రాణాలను సైతం వదిలిన ఆదర్శ గొప్ప నాయకురాలు, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ అని నల్లగొండ ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఇందిరాగాంధీ 39వ వర్ధంతి సందర్భంగా ఎంపి క్యాంప్ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బ్యాంకుల జాతీయకరణ, భూసంస్కరణలు అమలు, పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు తెచ్చి అందరి చేత ఇందిరమ్మగా పిలుచుకున్నారని అన్నారు. ఇందిరాగాంధీ సేవలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు కాంగ్రెస్‌పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో ఐఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్, నాయకులు సాముల శివారెడ్డి, ఎంపిపి గూడెపు శ్రీనివాస్, ఆదెర్ల శ్రీనివాసరెడ్డి, గల్లా వెంకటేశ్వర్లు, శాసనాల నాగసైదయ్య, సైదా, తన్నీరు మల్లికార్జున్, జక్కుల మల్లయ్య, కస్తాల శ్రావణ్, బాచిమంచి గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి కాంగ్రెస్‌లో చేరికలు

కొండమల్లేపల్లి 31 ప్రభాతవార్త



మండల కేంద్రంలో స్థానిక ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్‌రెడ్డి కార్యాలయంలో మంగళవారం నాడు కొండమల్లేపల్లి మండలానికి చెందిన బిఆర్ఎస్ మరియు బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 40 కుటుంబాలు మండల అధ్యక్షుడు వేమన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు కైసర్ ఖాన్, బొడ్డుపల్లి సైదులు, సుధాకర్, శ్రీనివాస్ యాదవ్, నీలం శ్రీను, లింగయ్య, కృష్ణా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిలో గుమ్మడివెల్లి గ్రామం నుంచి గుంటోజు రామచారి, ఆంజనేయులు, జంగయ్య, నాగరాజు, బ్రహ్మయ్య, అశోక్, అబ్బనోనిగూడెం నుంచి యాదయ్య, అంజి, అనిల్, దేవేందర్, నగేష్, శ్రీను, తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి

తిరుమలగిరి 31 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఇందిరా గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇందిరా గాంధీ గరీబ్ హటావో నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషి చేశారని భారతదేశంలో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు అందరి చేత అమ్మ అని పిలిపించుకున్న ఉక్కు మహిళ తన చివరి రక్తపు బొట్టు వరకు దేశ అభివృద్ధి కోసం కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధారావత్ జమిలాల్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, అనుబంధ సంఘాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, గ్రామశాఖ అధ్యక్షులు, విద్యార్థి యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

తుంగతుర్తి, అక్టోబర్ 31 ప్రభాతవార్త:



మండల కేంద్రంలో టౌన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారతదేశపు మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రి, ఉక్కుమహిళ, భారతరత్న గౌస్రీ స్వర్గీయ ఇందిరాగాంధీ 39వ వర్ధంతి సందర్భంగా టౌన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు గరిబ్‌కు హటావో దేశ్‌కు బచావో అని దేశ ప్రజలకు ఇందిరాగాంధీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి టౌన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెండెం రామ్మూర్తి, పెద్ద బోయిన అజయ్, తెలంగాణ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొండరాజు, తుంగతుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వీరబోయిన గంగరాజు, యువజన కాంగ్రెస్ నాయకులు ఉప్పుల రాంబాబు, మాచర్ల అనిల్, అక్కినపల్లి నరేష్, నజీర్, నరేష్, ఎండి అబ్దుల్, సిద్దిక్, లింగయ్య, శ్రీశైలం, నారాయణదాసు శ్రీను, ఉప్పుల రంగన్న, అఫ్జల్, నారాయణదాసు వెంకన్న, రాములుపాల్గొన్నారు.

## నేతికి స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు

నార్కట్‌పల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త



ఇటీవలి కాంగ్రెస్‌లో చేరిన నేతి విద్యాసాగర్ మొదటి సారి ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలకేంద్రానికి రాగా ఆయనకు కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎన్నికల ప్రచార రథంపై ప్రచారం నిర్వహిస్తూ తెలంగాణ లో కాంగ్రెస్ గెలుపొందుతుందని, ఇందిరమ్మ రాజ్యం తప్పక వస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ, ప్రతీ ఒక్కరూ మన నేస్తం హస్తంను ఆదరించాలని కోరారు.అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు పథకాలను పార్టీ తప్పక అమలు చేస్తుందని ఆయన అన్నారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య,మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య, ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి,తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రిటైర్ట్ ప్రధానోపాధ్యాయుడు మృతి

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు సందుల జనార్దన్(82) అనారోగ్యంతో బాధ పడుతూ మంగళవారం మృతి చెందారు. వృత్తిలో ఆయన చేసిన సేవలు అమోఘం. వివిధ రకాల హిందీ పరీక్షలు విద్యార్థులకు, యువతకు రాయించి అనేక మంది జీవితాల్లో వెలుగు నింపారు. ఉపాధ్యాయ లోకానికి ఆదర్శంగా నిలివారన్నారు. మృత దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. అంతిమ యాత్రలో పాల్గొని నివాళులు అర్పించారు.

## నమిల హై స్కూల్‌లో పోలీసు కళాబృందం ప్రదర్శన

రాజాపేట ప్రభాతవార్త:



తెలంగాణ పోలీసు శాఖ రాచకొండ కమీషనరేట్ పరిధిలోని రాజాపేట పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నమిల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జాగృతి పోలీసు కళా బృందం చేత విద్యార్థులకు సైబర్ క్రైమ్, దుర్వ్యసనాల బారిన పడకుండా ఉండటానికి అవసరమయిన చక్కటి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సెల్ ఫోన్లు, కంప్యూటర్లు, ల్యాప్ టాప్‌ల ద్వారా జరుగుతున్న సైబర్ నేరాల బారిన పడకుండా ఉండాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటిస్తే మంచిదని తెలిపారు. సైబర్ క్రైమ్‌లో కంప్లైంట్ ఇవ్వడానికి 1930 నెంబర్‌కు, ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాల గురించి 100 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చిన వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని రాజాపేట సబ్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐ మైసయ్య, హెడ్ కానిస్టేబుల్ యాదయ్య, కానిస్టేబుల్‌లు శ్రీధర్ రెడ్డి, ప్రేమ్ కుమార్, కళాకారుడు కృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సమైఖ్యత దినోత్సవం

హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 31;:

; ఐసీడీఎస్ ప్రాజెక్టు అనుముల అధ్వర్యంలో హాలియాలోని 3వ అంగన్‌వాడీ కేంద్రంలో జాతీయ సమైఖ్యత దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సీడీపీవో గంధం పద్మావతి మాట్లాడుతూ భారత జాతి కులం, మతం ఒకే కుటుంబం, ఒకే దేశంగా కలిసి మెలిసి భారత జాతి ఐక్యత కోసం కలిసి ఉండాలని సూచించారు. అనంతరం ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సరిత, రమాదేవి, నాగమణి, యాదమ్మ, వెంకాయమ్మ, విజయలక్ష్మి, గౌస్య, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు విడుదల పట్ల హర్షం

నార్కట్‌పల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త



అక్రమ కేసులను మోపి అన్యాయంగా మాజి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును జైలు పాలు చేసిన జగన్ ప్రభుత్వానికి ప్రజలు తప్పక బుద్ధి చెబుతారని టిడిపి భువనగిరి పార్లమెంటు కార్యదర్శి లింగాల యాయదయ్య మరియు నార్కట్‌పల్లి మండల టిడిపి నాయకులు అన్నారు.మంగళవారం మధ్యంతర బెయిలుపై చంద్రబాబు విడుదల పట్ల వారు బాణాసంచాలు కాల్చి హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు చిరుమర్తి సైదులు, మండల నాయకులు పుల్లెంల మురళి, చింత లక్ష్మణ్, చెన్నారావు సత్తయ్య, బొల్లెద్దు రామలింగం, మంద నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు శోభన్ మృతి

గరిడేపల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త



మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు బత్తిని శోభన్‌బాబు(38) మంగళవారం మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యం తో ఇబ్బంది పడుతు చనిపోయాడు. చిన్నవయస్సులో చనిపోయిన శోభన్‌కు భార్య ఇద్దరు పిల్లలున్నారు. శోభన్‌బాబు మృతి పట్ల గరిడేపల్లి మండల ప్రెస్‌క్లబ్ సంతాపం తెలిపింది. సంతాపం తెలిపిన వారిలో మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కొండ సైదులు, ప్రధాన కార్యదర్శి ఎల్లావుల వెంకటేష్, సీనియర్ జర్నలిస్టులు ముచ్చర్ల గోపాలకృష్ణ(జికె), మేకపోతుల వెంకటేశ్వర్లు, తాటికొండ లక్ష్మణ్, నట్టె కోటేశ్వరరావు, చాగంటి వీరయ్య, కడారు వెంకటేశ్వర్లు,కొలిపాక జగదీష్, వల్లపుదాసు జోష్,లు ఉన్నారు.

## మహిళలకు సముచిత స్థానం కల్పిస్తున్న పార్టీ బీజేపీః జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి, అభ్యర్థి నివేదితరెడ్డి

హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 31;:



భారతీయ జనతా పార్టీ మాత్రమే మహిళలకు సముచిత స్థానం కల్పిస్తూ రాష్ట్రంలో అత్యధికంగా అభ్యర్థులను పోటీల్లో నిలబెట్టిందని బీజేపీ జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి, సాగర్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి నివేదితరెడ్డి అన్నారు. హాలియాలో మంగళవారం రాత్రి ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ సాగర్‌లో 70 ఏళ్లుగా మహిళలు పోటీ చేసే అవకాశం రాలేదని, బీజేపీ మాత్రమే అవకాశాన్ని కల్పించిందని ఓ మహిళకు సీటు దక్కడమే మహిళా విజయమని, ఇది మహిళలకు అంకితం ఇస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఇంటింటికి తిరిగామని, మరో 30 రోజుల్లో రూట్ మ్యాప్ సిద్ధం చేస్తూ ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి పట్ల ప్రజల్లో వ్యతిరేకత, అసంతృప్తి ఉందని, జానారెడ్డి నియోజకవర్గానికి 40 ఏళ్ల చేసింది ఏమీలేదని, 28 గ్రామాల్లో జైవీర్‌ను పూర్తిగా బహిష్కరిస్తున్నారని విమర్శించారు. నరేంద్రమోదీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే నా గెలుపుకు బాటలు వేస్తాయని ఆశాభావం వ్యక్త పరిచారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆంధ్రప్రదేశ్ మాత్ర ప్రధాన కార్యదర్శి మదుకర్, గోలి మధుసూదన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, కౌన్సిల్ సభ్యులు చెన్ను వెంకట్‌నారాయణరెడ్డి, కొంపల్లి శ్రీనివాస్‌యాదవ్; మన్నెం రంజిత్‌యాదవ్, గోపాల్‌రెడ్డి, సుంకర నారాయణరెడ్డి, కటకం మల్లిఖార్జున్, చలమల వెంకట్‌రెడ్డి, దుబ్బ అనిల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## యూత్ డిక్లరేషన్ ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**- జ్యోతిష్**

మునుగోడు అక్టోబర్ 31 ప్రభాతవార్త



,కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన యూత్ డిక్లరేషన్ ప్రజల్లోకి తీసుకెళ్లాలని భువనగిరి పార్లమెంట్ డోర్ టు డోర్ క్యాంపెయినింగ్ ఇంఛార్జ్ జ్యోతిష్ యువజ న కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం మండలకేంద్రంలోని రాజగోపాల్‌రెడ్డి క్యాంప్ ఆఫీస్‌లో యువజన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల స మావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించే బాధ్యత యువజన కాంగ్రెస్ పైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి వెలిమినేటి సురేష్, భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బ ర్రె నరేష్, నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మందుల సైదులు, గట్టుప్పల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పెద్దగోని నరేందర్, మునుగోడు మండల అధ్యక్షులు నక్క వెంకన్న, మని, సాయి, పూర్ణ ప్రసాద్, ఉదయ్, వెంకటేష్, అజయ్, ఆది, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులు

మునుగోడు అక్టోబర్ 31 ప్రభాతవార్త



భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని మంగళవారం మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురిగి నర్సింహగౌడ్‌ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కిష్టాపురం ఎంపిటిసి బీమనపల్లి సైదులు, బ్లాక్ కాం గ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, టౌన్ అధ్యక్షులు యసరని దినేష్, దోటి వెంకటేశ్వర్లు, నాయకులు ఉదయ్, చెన్నారెడ్డి, శ్రీనివాస్, సైదులు, రామలింగం, మహరాజ్, మహేష్‌గౌడ్ తదితరులున్నారు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి

మర్రిగూడ,31అక్టోబర్,ప్రభాతవార్త:

విద్యుత్ షాక్‌తో గాయపడిన మహిళ మృతి చెందిన సంఘటన మర్రిగూడ మండలంలోని వట్టిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం వట్టిపల్లి గ్రామానికి చెందిన నీలా రాములమ్మ(55) ఈ నెల 14వ తేదీన తన ఇంటిలో లైట్ వేయడంకోసం కరెంట్ స్విచ్ ఆన్ చేయడంతో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి ఎగిరి పడటంతో మెడ వెనుకభాగంలో గాయం కాగా, వెంటనే చికిత్స నిమిత్తం మర్రిగూడ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌లో గాంధీ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ ఈ నెల 29వ తేదీన మృతి చెందినట్లు ,మృతురాలి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మర్రిగూడ ఎస్ఐ కె.రంగారెడ్డి తెలిపారు.

# రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం: ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**మోతె, అక్టోబర్ 31, ప్రభాతవార్త:** రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బొడబండ్ల గూడెంలో ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో వెనుకబడిందని, రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేశారని, దళితున్ని సీఎం చేస్తానని మాట ఇచ్చిన కేసీఆర్ మరిచి ఇప్పుడు బీసీ మాట ఎత్తుతున్నాడని, రాష్ట్ర ప్రజలు గమనించాలన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు కేసీఆర్ మాటలు నమ్మే పరిస్థితిలో లేరని ఆయన తెలిపారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న అన్ని పథకాలను నవంబర్ 3 వరకు పూర్తిచేయాలని ప్రభుత్వానికి సూచించామని, కేసీఆర్ కాంగ్రెస్ నాయకులు పథకాలు అమలు చేయకుండా ఎన్నికల కమిషన్‌కి పిర్యాదు చేశారని అనడం విడ్డూరం అన్నారు. నియోజకవర్గంలో ప్రజలు ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఎన్నో అవమానాలకు గురయ్యారని, రాబోయే ఎన్నికలోట్ల కాంగ్రెస్ పార్టీని అధిక మెజారిటీతో నియోజకవర్గంలో, రాష్ట్రంలో గెలిపించ బోతున్నారని ఆయన ఆశాబావం వ్యక్తం చేశారు. ఈ నెల రోజుల కాలంలో ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ ప్రబుత్వం ప్రవేశపెట్టబోయే ఆరు గ్యారెంటీ పథకాలను వివరించాలన్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చంద్రరావు సమక్షంలో వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌పార్టీలో భారీ సంఖ్యలో కార్యకర్తలు చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసుదన్‌రెడ్డి, ఎంపీపీ ముప్పాని ఆశా, జెడ్‌పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు, సీనియర్ నాయకులు నూకల మధుసుదన్‌రెడ్డి, ముప్పాని శ్రీకాంత్‌రెడ్డి, మైనంపాటి గురువారెడ్డి, కోదాడ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర సుధారానిపుల్లారెడ్డి, మైబు జానీ, ప్రసాద్‌రావు, అంకిరెడ్డి శ్రీనివాస్, ఏఐసీయుడబ్ల్యు, జిల్లా చైర్మన్ దోసపాటి చిరంజీవి, మహిళా మండల అధ్యక్షురాలు తుండు నాగేంద్ర, సతీష్‌బాబు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రామాచారి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెలుగు వీరన్న, ఎన్‌ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులు గుండాల నవీన్, సర్పంచులు మామిడి అనిత వెంకటేశ్వర్లు, చెరుకుపల్లి ఎల్లయ్య, కొర్ర తిరుపతినాయక్, వెంకటేశ్వర్లు, మెట్టు అలివేలు నారాయణరెడ్డి, నాగు నాయక్, ఎంపీటీసీలు బానోత్ లలిత బాస్కర్‌నాయక్, పున్నమ్మ, సోషల్ మీడియా మండల అధ్యక్షులు అర్వపల్లి గణేస్, మామిడి వెంకటేశ్వర్లు, బొడ్డు నర్సయ్య, కారింగుల కనకయ్య, బొడ్డు పాలయ్య, వీరారెడ్డి, వివిధ గ్రామాల గ్రామశాఖ అద్యక్షులు, నందిగామ కృష్ణారెడ్డి, వట్టికుట్టి ఐలయ్య, యూత్ కాంగ్రెస్ తండు సంజీవగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ ఎన్నికలలో భాగంగా నామినేషన్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి: కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్

**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ:** తెలంగాణ శాసన సభకు జరుగనున్న సాధారణ ఎన్నికలలో భాగంగా నామినేషన్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నల్లగొండ ఆర్‌డిఓ కార్యాలయంలో నల్లగొండ నియోజకవర్గ రిటరి ్నంగ్ అధికారి కార్యాలయం సందర్శించారు. నవంబర్ 3 నుండి నామినేషన్‌ల స్వీకరణకు సంబందించి రిటర్నింగ్ అధికారికి సూచనలు చేశారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అకౌంటింగ్ టీం, వివిటి, సివిజిల్, హెల్ప్‌డెస్ ్కలను పరిశీలించారు. రిటర్నింగ్ అధికారి గదిలో సిసి కెమెరా ఏర్పాటు చేయాలని, నామినేషన్ సమయం రికార్డు చేయాలని అన్నారు. నామినేషన్ సందర్భంగా 100మీల పరిధి మార్కింగ్ చేసి నామినేషన్ వేసేందుకు అభ్యర్థి, ప్రతి పాదకులు, వాహనాలను ఎన్నికల నిబంధనల మేరకు అనుమతించాలని అన్నారు. జిల్లా కలెక్టర్‌తో పాటు రిటర్నింగ్ అధికారి రవి, తహశీల్దార్ రవి, టూటౌన్ సబ్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# భువనగిరిలో 40 ఏళ్ల చరిత్ర తిరగరాయనున్నాం

## కాంగ్రెస్ బలం బలగం ఉంది.. గెలుపు మనదే : కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

**బీబీనగర్, అక్టోబర్ 31 ప్రభాతవార్త** కాంగ్రెస్‌కు బలం.. బలగం ఉన్నదని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లా పనిచేస్తే భువనగిరి ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని ఆ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పథకం కార్డును ప్రతి ఇంటికి చేర్చాలని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, ఈ సారి రాష్ట్రంలో ఇటు భువనగిరిలో కాంగ్రెస్ గెలుపును ఎవ్వరు అడ్డుకోలేరన్నారు. భునవగిరి నియోజవకర్గంలో ప్రజలు బిఆర్ఎస్ పార్టీతో విసుగు చెంది కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, బిఆర్ఎస్ ఎమ్మెల్యే ఏనాడు కూడా ప్రజా సంక్షేమాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఎయిమ్స్ కోసం కాంగ్రెస్ ఉద్యమాలు చేపట్టిందని, ఉద్యమాల ఫలితమే ఎయిమ్స్ వచ్చిందన్నారు. నియోజవకర్గంలో ఎన్నో సమస్యలతో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారని, ఏనాడూ స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోలేదన్నారు. మూసీ ప్రక్షళన, రుద్రవెల్లి బ్రిడ్జి నిర్మాణంతో పాటు ఇచ్చిన హామీలు విస్మరించారన్నారు. ఎన్నికల కోసం దళిత బంధు, బిసి బందుల పేరిట పథకాలను తెచ్చారాన్నరు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను దగా చేస్తుందన్నారు. బిఆర్ఎస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఏనాడు ప్రజా సమస్యలపై మాట్లాడని పైళ్ల శేఖర్‌రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని, రైతులకు బేడీలు వేసిన ప్రభుత్వమని, ఆ రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదన్నారు. కర్ణాటక రాష్ట్రంలో మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకంలను గడప గడపకు తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్ ్టకి తగిన గుణపాఠం చెప్పి 40 ఏళ్ల చరిత్ర తిరగదాయనున్నట్లు తెలిపారు. మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాతడుతూ ప్రజల్లో చైతన్యం వచ్చిందనిన్నారు. ఇచ్చిన హామీలు విస్మరించిన బిఆర్ఎస్‌కు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలతో ప్రజా ఊబిలో కొట్టుకపోక తప్పదన్నారు. కుంభం గెలుపు ఖాయమని, భారీ మెజార్ట కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల నుంచి భారీ సంఖ్యలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, తంగెళ్లపల్లి రవికుమార్, పొటోళ్ల శ్యామ్‌గౌడ్, సందిగారి బస్వయ్య, బాలక్రిష్ణ, గోళి నరేందర్‌రెడ్డి, టంటం భార్గవ్, పంజాల పెంటయ్య, దండెం ప్రభాకర్, రాము నాయక్, సతీష్ నాయక్, మందడి వెంకట్‌రెడ్డి, తాళ్ల శ్రీనివాస్, స్వామి, రాజేశ్వర్, బసవయ్య, శిరీషరెడ్డి తదితరులున్నారు.





# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం



**మఠంపల్లి అక్టోబర్ 31 ప్రభాతవార్త** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భ క్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శిం చుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల నియామవళి పటిష్టంగా అమలుచేయాలి - ఎస్పీ రాహుల్ హెగ్డే

**గరిడేపల్లి,నేరేడుచర్ల అక్టోబర్ 31 ప్రభాతవార్త**



ఎన్నికల సమయంలో ఎలాంటి నిర్లక్ష ్యం వహించవద్దని ఎన్నికల నియామవళిని పటిష్టంగా అమలుచేయాలని సూర్యాపేట జిల్లా ఎస్‌పి రాహుల్ హెగ్డే పోలీసులను ఆదేశించారు. మంగళవారం ఆయన గరిడేపల్లి, నేరేడుచర్ల పోలీస్‌స్టేషన్లను సందర్శించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతు ట్రబుల్ మాంగర్స్‌ను బైండోవర్ చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల బందోబస్తు ఏర్పాట్లు, ఎన్ఫోర్స్మెంట్ నిర్వహణ, ఆకస్మిక తనికీలు, సమస్యాత్మక ప్రాంతాల్లో నిఘా, అక్రమ రవాణా,ప్రలోభాలు నిరోధం అనే అంశాలపై చర్చించి సిబ్బందికి సలహాలు సూచనలు అందించారు. గత ఎన్నికల్లో నేర చరిత్ర కలిగిన వ్యక్తులను బైండోవర్ చేయాలన్నారు. అనంతరం మండల భౌగోళిక మ్యాప్‌ను, మండల పరిధిలో నమోదవుతున్న నేరాల తీరుతెన్నులు కేసుల దర్యాప్తు, కేసులు చేదనను పరిశీలించా రు. అత్యాధునికమైన సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల వేళ గ్రామాల్లో అలజడులు జరగకుండా ఎన్నికల నియామవళిపై గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల విధులపై సమీక్షంచి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయన వెంట కోదాడు డిఎస్పీ ప్రకాశ్, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ రాజేష్, గరిడేపల్లి ఎస్ఐ వెంకటరెడ్డి తదితరులున్నారు.

# చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ పట్ల అభిమానుల ఆనందోత్సాహం

## బాణసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేసిన అభిమానులు

**నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 31 ప్రభాతవార్త** ఆం ధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ఎన్.చంద్రబాబునాయుడుకు మధ్యంతర బెయిల్ మంజూరు కావడం పట్ల నేరేడుచర్లలో మంగళవారం రాత్రి అభిమానులు ఆనందోత్సా హాలతో బాణసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకుడు పాల్వాయి రమేష్ ఆధ్వర్యంలో ప్రదర్శనంగా స్థానిక ప్రధాన కూడలి వద్దకు వెళ్లి బాణసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. చంద్రబాబు మధ్యంతర బెయిల్ మంజూరు కావడంతో దీపావళి పండుగ ముందుగానే వచ్చిందని అభిమానులు హర ్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల, పట్టణ అధ్యక్షులు ఇంజమూరి వెంకటయ్య, పోనుగోటి జంగారావు, వ్యాపారవేత్త రావులపల్లి ప్రసాద్, సుంకర ప్రదీప్తి, చెరుకూరి తిరపతమ్మ, నిమ్మగడ్డ పూర్ణ చౌదరి, వేమూరి నాగదేవి, అల్లు రాజేశ్వరి, కనకమేడల రమణమ్మ, సులోచన, పచ్చా రత్తమ ్మ, ఎన్.రాధ, పోలవరపు మణి, సిహెచ్.కవిత, కె.నారాయ ణమ్మ, ఆర్.రమ, వై.జయమ్మ, మన్నం దివ్య, కుంకు ఆదిలక్ష్మి, కుంకు రత్తమ్మ, సుంకర క్రాంతికుమార్, యారవ సురేష్, నిమ్మగడ్డ సుబ్బారావు, ఏనుగంటి పుల్లయ్య, రావులపల్లి రోశయ్య, అల్లు నాగభూషణం, కుంకు మోహన్‌రావు, యరసింగు నారాయణచౌదరి, సామ సైదులు, చందమళ్ల వెంకన్న, చింతల నర్సి ంహారావు, వెంగళరావు తదితరులు పాల్గొన్నారు.